మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక




ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 65 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | ఆదివారం 2 మార్చి 2025 | వెల : 2-00



# పీవీ సునీల్ కుమార్‌పై వేటు!

- సీఐడీ మాజీ చీఫ్‌ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- ఆ ఐదేళ్లలో ఆరు సార్లు విదేశీ పర్యటనలు
- ఒక దేశానికి వెళ్లేందుకు పర్మిషన్ పొంది వేరే దేశానికి వెళ్లిన సీనియర్ ఐపీఎస్
- అనుమతి లేకుండానే కొన్నిసార్లు పయనం
- అఖిల భారత సర్వీసు నిబంధనల ఉల్లంఘన నిర్ధారించిన సిసోడియా కమిటీ
- విదేశాల్లో వ్యాపారాలు, బినామీలు, బంధువులు ఉన్నట్లు అనుమానాలు
- విదేశాల నుంచి నిధులు తీసుకొచ్చి ఆన్‌లైన్లో పంచారని ఫిర్యాదులు
- దీంతో త్వరలో ఈడీ కూడా రంగంలోకి!

**స్వర్ణసాగరం అమరావతి**

జగన్ హయాంలో సీఐడీ అధిపతిగా, నిఘా విభాగం చీఫ్‌గా పనిచేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ పై సస్పెన్షన్ వేటుపడింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాల్లో పర్యటించడం.. ఒక దేశానికి వెళ్తానని చెప్పి.. మరో దేశం లో తిరగడం అఖిల భారత సర్వీసు నిబం ధనలకు విరుద్ధమని తెలిసినా.. గీత దాటారని తేలడంతో ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. అనధికారికంగా ఆయన చేపట్టిన విదేశీ పర్యటనలు జాతీ య భద్రతకు ముప్పు తెచ్చేలా ఉన్నాయని తెలిపారు. కీలక స్థానాల్లో పనిచేసే ఐపీఎస్ అధికారుల వద్ద చా లా సున్నితమైన సమాచారం ఉంటుందని, పర్యటన ల్లో ఉల్లంఘనలు గమనిస్తే ఆ రహస్య సమాచారం బయటకు పొక్కి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. రూ. వేల కోట్ల ఆర్థికపరమైన కేసుల దర్యాప్తు, విదేశాల్లో దాక్కున్న నిందితులపై విచారణలు సీఐడీ పరిధిలోనే ఉంటాయని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో గుర్తుచేసింది.తనకన్నా పైస్థాయి అధికారులకు కనీస సమాచారం ఇవ్వకుండా వెళ్లడం తీవ్రమైన తప్పుగా పరిగణించిం ది. 2019-24 నడుమ ఐదేళ్లలో ఆరు సార్లు సునీల్‌కుమార్ జరిపిన విదేశీ రహస్య పర్యటనల లోగుట్టు వెలికి తీయాల్సి ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో విచారణ పూర్తయ్యేవరకు విజయవాడ వదిలివెళ్లొద్దని ఆయన్ను ఆదేశించింది. క్రమశిక్షణ కలిగిన యూనిఫామ్ సర్వీసుల్లో 30 ఏళ్లుగా పనిచేస్తున్న సునీల్‌కుమార్‌కు.. విదేశీ పర్యటనకు వెళ్లేందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని తెలియదా.. ఒక దేశానికి వెళ్తున్నట్లు చెప్పి మరో దేశంలో పర్యటించడం అఖిల భారత సర్వీసు నిబంధనల ఉల్లంఘ న కిందకు వస్తుందని తెలియదా..? అన్నీ తెలిసినా చేశారు. ఎందుకంటే ఆయన వెనకున్నది అప్పటి జగన్ ప్రభుత్వం. ఆ ఐదేళ్లలో సీఐడీ, నిఘా, అగ్నిమాపక విభాగాల అధిపతిగా పనిచేసిన ఆయన.. ఐపీసీ చట్టాన్ని పక్కన బెట్టి వైసీపీ రాజ్యాంగాన్ని అమలు చేశారన్న ఆరోపణలు ఉన్నా యి. ఆయన తీరుపై విచారణకు గత నెలలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పీ సిసోడియాను ప్రభుత్వం నియమించింది. సునీల్‌కుమార్ ఆలిండియా సర్వీసెస్(కండక్ట్) రూల్స్ ఉల్లంఘించినట్లు విచారణలో తేలింది. ఐపీఎస్ అధికారులు ఎప్పుడు విదేశాలకు వెళ్లినా ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాల న్న చైన్ ఆఫ్ కమాండ్ ప్రోటోకాల్‌ను ఆయన పాటించలేదని వెల్లడైంది. దీనిని క్రమశిక్షణరాహిత్యంగా పరిగణిస్తూ డిసిప్లిన్ అండ్ అప్పీల్ రూల్స్ కింద ప్రభు త్వం సస్పెండ్ చేసింది.

**ఆ ఐదేళ్లలో వైసీపీ రాజ్యాంగం..**

జగన్‌రెడ్డి పాలనలో ఐపీసీని పక్కన బెట్టి వైసీపీ రాజ్యాంగాన్ని అమలు చేసిన అధికారుల్లో సునీల్‌కుమార్ అగ్రస్థానంలో ఉంటారు. తాడేపల్లి ప్యాలెస్ నుం చి ఆదేశాలు అందడమే ఆలస్యం.. సామాన్యులైనా, వృద్ధ మహిళలైనా.. పార్లమెంటు సభ్యుడైనా.. ఎవరినీ వదల్లేదు. సాక్షాత్తూ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో అనుచిత, అసభ్యకర పోస్టులు పెట్టిన వైసీపీ శ్రేణులను, జగన్ అభిమానులను హై కోర్టే ఆదేశించినా అరెస్టు చేయలేదు.యూనిఫామ్ సర్వీసులో ఉంటూ అంబేద్కర్ ఇండియా మిషన్ (ఎయిమ్) పేరుతో ప్రైవేటు సంస్థను ఏర్పాటు చేసుకున్నారు. - మిగతా 3లో



## 9,000 హార్స్‌పవర్ రైలు ఇంజిన్ సిద్ధం

- రైల్వే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిది
- దేశంలోని చాలామంది రైళ్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.
- తాజాగా భారతీయ రైల్వే అత్యంత శక్తివంతమైన ఇంజిన్‌ను రూపొందించింది
- ఈ ఇంజిన్ వచ్చే నెలలో ట్రాక్‌లపై పరుగులు తీయనున్నదని సమాచారం.

# మహిళలకు చేయూత

## 1.02 లక్షల మంది మహిళలకు కుట్టు మిషన్లు

- లబ్ధిదారులకు ప్రత్యేక శిక్షణ
- మహిళల కోసం రూ.255 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు కు కృతజ్ఞతలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**స్వర్ణసాగరం అమరావతి**

మహిళలకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆర్థిక మేలు కలిగేలా నిర్ణయం తీసుకుంది. టైలరింగ్ లో మహిళలకు శిక్షణ అందజేసి, వారికి కుట్టు మిషన్లు ఉచితంగా అందజేయనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడుతూ, ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మహిళలకు ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మరో టైలరింగ్ లో శిక్షణ అందజేసి, ఉచితంగా కుట్టుమిషన్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించడంపై ప్రశంసలు వ్యక్తమవుతు న్నాయి. సమాజాభివృద్ధిలో మహిళలే కీలకమని గుర్తించిన టీడీపీ ప్రభుత్వాలు...వారి సాధికారితకు, ఆత్మగౌరవానికి, - మిగతా 3లో



## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రఘురామ కృష్ణరాజు కేసు, అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడంపై చర్యలు



## రైతులకు శుభవార్త..

- రైతులకు శాశ్వత విద్యుత్ కనెక్షన్‌ను కేవలం రూ.5 మాత్రమే
- మధ్యప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఈ పథకాన్ని త్వరలో అమలు
- మధ్యప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం రైతులను ప్రోత్సహించడం. వారి జీవితాలను మెరుగుపరచడం
- విద్యుత్ సమస్యలు లేకుండా, సాగునీటి అవసరాలను తీర్చేందుకు సౌర (సోలార్) పంప్‌లను ఏర్పాటు

# కౌంటింగ్..టైమ్

- నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు
- నిరవధికంగా కౌంటింగ్ ప్రక్రియ
- షిఫ్టుల వారీగా సిబ్బంది నియమకం
- ఏలూరు సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి
- ప్రాధాన్యతా ఓట్లను బట్టి ఫలితం
- 36 గంటలకు పైగా సమయం పట్టే అవకాశం

**స్వర్ణసాగరం ఏలూరు**

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం ప్రారంభంకానుంది. ఈ మేరకు ఏలూరు సర్ సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. **కౌంటింగ్ జరుగుతున్న తీరును రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పర్యవేక్షిస్తారు.** - మిగతా 3లో



# నిర్మానుష్యంగా మహాకుంభమేళ ప్రాంతం







**లక్నో :** ప్రయాగ్ రాజ్‌లో దాదాపు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళ యాత్రికులతో కిక్కిరిసిపోయింది. 144 ఏళ్లకు ఒక్కసారి వచ్చే ఆ మహా కుంభమేళలో అమృత స్నానాన్ని చేసేందుకు దేశ విదేశాల నుంచి యాత్రికులు ప్రయాగ్ రాజ్‌కు పోటెత్తారు. జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు సాగిన ఈ మహా కుంభమేళ.. జనసంద్రంగా మారింది. ఈ కుంభమేళ ఇటీవల ముగియడంతో.. ప్రయాగ్ రాజ్ పరిసర ప్రాంతాలన్నీ నిర్మానుష్యంగా మారాయి.

ఇక ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం ప్రాంతంతోపాటు పరిసర ప్రాంతాలను 15 రోజుల్లో శుభ్రం చేసేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. దీనిని ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభించింది. అందులోభాగంగా యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను తీసి వేస్తున్నారు. అలాగే సంగమం ఘాట్లు, రహదారులను శుభ్రం చేస్తున్నారు. ఇక యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక మౌలిక సదుపాయాలను సైతం తొలగిస్తున్నారు. అదీకాక.. 45 రోజుల పాటు యాత్రికులతో జనసంద్రంగా మారిన ఆ ప్రాంతం ప్రస్తుతం అతి కొద్ది మంది యాత్రికులతో ఉంది.

**ఆయన ఆధ్వర్యంలో..**

ఇక ఈ ప్రాంతంలో పరిశుభ్ర పరిచే కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి ఆకాంక్ష రానా పర్యవేక్షిస్తున్నారు. స్వచ్ఛతా మిత్రా, గంగా సేవా దుత్‌లో ఈ ప్రాంతాన్ని శుభ్రపరుస్తున్నారు. అలాగే ఈ ప్రాంతంలోని వ్యర్థాలను నైనీలోని నిర్వీర్యం చేసేందుకు బస్వార్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. మరోవైపు ఈ మహాకుంభమేళలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు.. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు 15 వేల పారిశుధ్య పనివారితోపాటు 2 వేల గంగా సేవా దూత్‌లను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

**గిన్నిస్ రికార్డులు..**

దీంతో మహాకుంభమేళ జరిగినన్ని రోజులు.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచారు. ఇక 45 రోజుల పాటు సాగిన ఈ మహాకుంభమేళలో రోజుకు 1.5 కోట్ల మంది భక్తులు ఈ సంగమంలో స్నానం చేశారు. ఇది మూడు గిన్నిస్ ప్రపంచ రికార్డులను సొంతం చేసుకుంది. అదే విధంగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీతోపాటు ఆయన కేబినెట్ మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు సైతం ఈ మహాకుంభమేళకు హాజరయ్యారు. విదేశీ ప్రముఖులు సైతం ప్రయాగ్ రాజ్ విచ్చేశారు.

**తప్పలేదు తొక్కిసలాట..**

జనవరి 29వ తేదీ మౌని అమావాస్య. ఈ రోజు మహాకుంభమేళలో తొక్కిసలాట జరిగింది. ఇందులో 30 మంది మరణించారు. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఈ మహాకుంభమేళలో పలుమార్లు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అందులో పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. ఇక యాత్రికుల రద్దీతో దాదాపు 300 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఏదీ ఏమైనా.. దాదాపు 144 ఏళ్లకు ఒక్కసారి మాత్రమే వచ్చే ఈ మహాకుంభమేళ.. రికార్డు సృష్టించింది.

# నడ్డా వారసుడి కోసం రంగం సిద్ధం




**న్యూఢిల్లీ :** వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారం సాధించి, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీకి నెక్స్ట్ బాస్ ఎవరనే ప్రశ్న ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. జేపీ నడ్డా తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారని ఆ పార్టీతో పాటు దేశ రాజకీయ వర్గాలన్నీ ఎదురుచూస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్చి 15 లోపు బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. బీజేపీ అధ్యక్షుడి ఎన్నికకు, 50 శాతం రాష్ట్రాలలో సంస్థాగత ఎన్నికలు తప్పనిసరి. దానికి ముందు, బూత్, మండల్, జిల్లా స్థాయిలకు ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం 36 రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో మాత్రమే ఎన్నికలు పూర్తయ్యాయి. కాబట్టి కనీసం ఆరు రాష్ట్రాలలో యూనిట్ చీఫ్‌ల ఎన్నికలు అవసరం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బెంగాల్, ఉత్తరప్రదేశ్, అస్సాంచ, గుజరాత్ రాష్ట్రాలలో బీజేపీ ఈ ప్రక్రియను వేగవంతం చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఎటువంటి మార్పు ఉండదు. అత్యున్నత పదవికి ప్రతిపాదిత పేర్లను సమర్పించాలని రాష్ట్ర ఇన్‌చార్జ్‌లను ఇప్పటికే పార్టీ అధిష్టానం కోరింది. ప్రస్తుతానికైతే ఏ ఒక్కరి పేరు కూడా బీజేపీ జాతీయ అధ్యక్షుడి రేసులో వినిపించడం లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించబడాలంటే.. కచ్చితంగా ఆ వ్యక్తికి ఆర్ఎస్ఎస్ ఆమోదం ఉండాల్సిందే. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి, ఆ సిద్ధాంతాన్ని నమ్మి, పాటించే వ్యక్తికే బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కనుంది. 2019లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జేపీ నడ్డా పార్టీ బాధ్యతలను స్వీకరించారు. జనవరి 2020లో ఆయన జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన కంటే ముందు ప్రస్తుత కేంద్ర హోంమంత్రి అమిత్ షా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఆయన నుంచి నడ్డా ఆ బాధ్యతలు స్వీకరించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా నడ్డా పదవీకాలాన్ని జూన్ 2024 వరకు పొడిగించారు. ఆ తర్వాత ఆయన ప్రభుత్వంలోకి ప్రవేశించడంతో, పార్టీ ఆయన తర్వాత ఎన్నికయ్యే అభ్యర్థుల కోసం చూస్తోంది. కానీ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. పార్టీలోని అగ్రనేతలు ఈ అంశంపై ఏకాభిప్రాయం సాధించాలని ఆశిస్తున్నారు. మరి చూడాలి ఎంతో పవర్ ఫుల్ పొజిషన్‌గా భావిస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఎవరు వస్తారో. బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో పలువురి పేర్లు ఉన్నాయి. మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాజస్థాన్ మాజీ సీఎం వసుంధర రాజే, పార్టీ జనరల్ సెకెటరీ సునీల్ బన్సల్, అగ్రనేతలు ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, వినోద్ తావ్డే వంటి ప్రముఖులు ఉన్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎవరనేది నిర్ధారణ కాదు.

# మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌కు మాయావతి షాక్



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌కు చెందిన బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి ఆదివారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆమె రాజకీయ వారుసుడిగా భావిస్తున్న మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను మరోసారి అన్ని పార్టీ పదవుల నుంచి తొలగించారు. ఆకాష్ తండ్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ కుమార్, రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌ను కొత్త జాతీయ సమన్వయకర్తలుగా నియమించారు. ఆదివారం లక్నోలో జరిగిన బీఎస్పీ సమావేశంలో ఈ మేరకు పార్టీలో భారీ మార్పులు చేశారు. కాగా, బీఎస్పీ సంస్థాగత బలాన్ని బలహీనపరిచే వర్గాలను సృష్టించడం ద్వారా పార్టీలో విభజనకు అశోక్ సిద్ధార్థ్ కారణమయ్యారని మాయావతి ఆరోపించారు. పార్టీకి లేదా ఉద్యమానికి హాని కలిగించడానికి తన పేరును దుర్వినియోగం చేస్తే వారిని వెంటనే తొలగిస్తానని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఈ సూత్రానికి అనుగుణంగా అశోక్ సిద్ధార్థ్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు మాయావతి తెలిపారు. ఆయన ప్రభావం ఉన్న అల్లుడు ఆకాష్ ఆనంద్‌ను కూడా పార్టీ బాధ్యతలన్నింటి నుంచి తొలగించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని బహుజనుల పురోగతికి మాత్రమే కాకుండా దేశ పురోగతికి ఈ మార్పు అవసరమని అన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకల ప్రణాళికలను కూడా మాయావతి వెల్లడించారు.

## 9,000 హార్స్‌పవర్ రైలు ఇంజిన్ సిద్ధం



**న్యూఢిల్లీ:** భారతీయ రైల్వే దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని అంటారు. దేశంలోని చాలామంది రైళ్లపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. అటు ప్రయాణికులను, ఇటు వస్తువులను తరలించేందుకు రైళ్లు రవాణా రంగంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. రైల్వేలు ఒకవైపు ఆధునికత దిశగా పరిగెడుతూ, మరోవైపు ప్రయాణికులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నాయి. తాజాగా భారతీయ రైల్వే అత్యంత శక్తివంతమైన ఇంజిన్‌ను రూపొందించింది. ఈ ఇంజిన్ వచ్చే నెలలో ట్రాక్‌లపై పరుగులు తీయనున్నదని సమాచారం. ఈ అత్యంత శక్తివంతమైన ఇంజిన్‌ను గుజరాత్‌లోని దాహొద్ ఫ్యాక్టరీలో తయారు చేశారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా ఈ ఇంజిన్ తయారు చేసిన ఫ్యాక్టరీని సందర్శించారు. ఇక్కడ గూడ్స్ రైలు ఇంజన్లు తయారు చేస్తుంటారు. ప్రస్తుతం మొదటి అత్యంత శక్తివంతమైన ఇంజిన్ సిద్ధం అయ్యింది. ఈ రైల్వే కర్మాగారాన్ని 'మేక్ ఇన్ ఇండియా' ధ్యేయంలో భాగంగా ఏర్పాటు చేశారు. ఈ కర్మాగారానికి 2022లో ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. కేవలం మూడేళ్లలో ఈ కర్మాగారం దేశంలోనే అత్యంత శక్తివంతమైన రైలు ఇంజిన్‌ను నిర్మించి, ట్రాక్‌పైకి తీసుకువచ్చింది. భారతీయ రైల్వే ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను 6000 హార్స్‌పవర్ నుండి 9000 హార్స్‌పవర్‌కు అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇంజినీరింగ్ కంపెనీ సీమెన్స్ గుజరాత్‌లోని దాహొద్‌లో రూ.20,000 కోట్ల ఖరీదు చేసే 9,000 హార్స్ పవర్ కలిగిన 1,200 ఎలక్ట్రిక్ ఇంజిన్‌లను తయారు చేయనుంది. 9000 హార్స్‌పవర్ సామర్థ్యం కలిగిన ఈ ఇంజిన్ 4,500 టన్నుల సరుకును మోసుకెళ్లే గూడ్స్ రైలును అధిక వేగంతో నడుపుతుంది. ఒక సాధారణ ట్రక్కు 7 నుండి 10 టన్నుల వస్తువులను మాత్రమే తీసుకువెళుతుంది. ఈ నూతన ఇంజిన్లతో రైళ్ల వేగం గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల మేరకు పెరగనుంది.

## 'ప్రజలు యాచించే అలవాటును పెంచుకున్నారు'.. బీజేపీ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



**భోపాల్:** కేంద్ర మాజీ మంత్రి, మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి ప్రహ్లాద్ పటేల్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రజలు యాచించే అలవాటు పెంచుకున్నారని అన్నారు. ప్రజా సమస్యల వినతులను 'భిక్షాటన'గా ఆయన అభివర్ణించారు. శనివారం రాజ్‌గఢ్ జిల్లాలో వీరాంగన రాణి అవంతిబాయి లోధి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రహ్లాద్ పటేల్ పాల్గొన్నారు. పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి అయిన ఆయన ఈ సందర్భంగా సభలో ప్రసంగించారు. 'ప్రభుత్వం నుంచి భిక్షాటన చేసే అలవాటును ప్రజలు పెంచుకున్నారు. నాయకులు వచ్చినప్పుడు పిటిషన్లతో నిండిన బుట్టను అందజేస్తారు. వారికి వేదికపై దండలు వేస్తారు. వారి చేతుల్లో లేఖలు ఉంచుతారు. ఇది మంచి అలవాటు కాదు. అడగడానికి బదులుగా, ఇచ్చే మనస్తత్వాన్ని పెంపొందించుకోండి. ఇది సంతోషకరమైన జీవితానికి దారితీస్తుంది. సంస్కారవంతమైన సమాజాన్ని నిర్మించడంలో సహాయపడుతుందని నేను మీకు హామీ ఇస్తున్నా' అని అన్నారు. కాగా, ప్రజలు ఉచితాలపై అధికంగా ఆధారపడటం సమాజాన్ని బలోపేతం చేయడానికి బదులుగా బలహీనపరుస్తుందని మంత్రి ప్రహ్లాద్ పటేల్ అన్నారు. 'ఈ యాచకుల సైన్యం సమాజాన్ని బలోపేతం చేయడం లేదు. అది బలహీనపరుస్తుంది. ఉచిత వస్తువుల పట్ల ఆకర్షణ ధైర్యవంతులైన మహిళల గౌరవానికి చిహ్నం కాదు. మనం వారి విలువలకు అనుగుణంగా జీవించినప్పుడు అమరవీరుడిని నిజంగా గౌరవిస్తారు' అని వ్యాఖ్యానించారు. మరోవైపు ఎప్పుడైనా భిక్షాటన చేసిన అమరవీరుడి పేరు చెప్పగలరా? అని ప్రహ్లాద్ పటేల్ అడిగారు. అలా అయితే తనకు చెప్పాలని అన్నారు. 'నర్మద పరిక్రమ యాత్రికుడిగా నేను భిక్ష అడుగుతా. కానీ నా కోసం ఎప్పుడూ అడగను. ప్రహ్లాద్ పటేల్‌కు ఏమీ ఇచ్చారని ఎవరూ చెప్పరు' అని అన్నారు. కాగా, బీజేపీ మంత్రి ప్రహ్లాద్ పటేల్ చేసిన ఈ వ్యాఖ్యలపై ఎంపీ కాంగ్రెస్ అధ్యక్షుడు జీతు పట్వారీ స్పందించారు. ఆయన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. 'బీజేపీ అహంకారం ఎంత స్థాయికి చేరిందంటే వారు ప్రజలను బిచ్చగాళ్ళు అని పిలుస్తున్నారు. ఎన్నికలకు ముందు తప్పుడు వాగ్దానాలు చేసి, వాటిని నెరవేర్చడానికి నిరాకరిస్తారు. ప్రజలు వాటిని గుర్తుచేసినప్పుడు సిగ్గు లేకుండా బిచ్చగాళ్ళు అని పిలుస్తారు. వారు గుర్తించుకోవాలి. త్వరలో ఈ బీజేపీ నాయకులు ఓట్లు అడుక్కోవడం కోసం వస్తారు' అని మండిపడ్డారు.

## రైతులకు శుభవార్త..



రైతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు శాశ్వత విద్యుత్ కనెక్షన్‌ను కేవలం రూ.5 మాత్రమే అందిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం మోహన్ యాదవ్ ప్రకటించారు. మధ్యప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఈ పథకాన్ని త్వరలో అమలు చేయనుంది. ఈ సందర్భంగా సీఎం మోహన్ యాదవ్ మాట్లాడుతూ... మధ్యప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం రైతులను ప్రోత్సహించడం. వారి జీవితాలను మెరుగుపరచడం. విద్యుత్ సమస్యలు లేకుండా, సాగునీటి అవసరాలను తీర్చేందుకు సౌర (సోలార్) పంప్‌లను ఏర్పాటు చేయబోతున్నాం. వచ్చే మూడు సంవత్సరాల్లో 30 లక్షల సోలార్ పంప్‌లను రైతులకు అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. రైతుల నుండి సౌర విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలు చేయబోతుంది. తద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశముంది. కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో సరైన రోడ్లు, విద్యుత్, మౌలిక సదుపాయాలు లేకుండా ఇబ్బంది పడ్డాం. కానీ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి పూర్తిగా మారిపోయింది' అని వ్యాఖ్యానించారు.

# మహిళలకు చేయూత

-మొదటిపేజీ తరువాయి

సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యమిస్తున్నాయి. నాడు అన్న ఎన్టీఆర్ ఆస్తిలో మహిళలకు సమాన హక్కులు కల్పించడంతో పాటు రాజ్యాధికారంలోనూ భాగస్వాములను చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు కూడా అన్నింటా మహిళలకు ప్రథమ ప్రాధాన్యమిస్తున్నారు. ఇళ్ల పట్టాలను మహిళల పేరునే మంజూరు చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు కూడా వారి పేరు మీదనే చేపడుతున్నారు. విద్య, ఉద్యోగావకాశాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదే. మహిళల అభ్యున్నతికి వెన్నంటి ఉంటూ భరోసా కల్పిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు వారికి ఆర్థికాభ్యున్నతి కల్పించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా స్వయం ఉపాధి పథకాల్లోనూ మహిళలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. ఇంటి పట్టున ఉండే మహిళలకు ఆర్థిక భరోసా కలిగేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. కేవలం శిక్షణ ఇవ్వడమే కాకుండా వారికి కుట్టుమిషన్లను కూడా ఉచితంగా అందజేయనున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లబ్ధిదారులకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కేంద్రాలు ప్రారంభంకానున్నాయి.



**1,02,832 మహిళా లబ్ధిదారుల ఎంపిక**

రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజక వర్గాల్లోనూ బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సామాజిక వర్గానికి చెందిన 1,02,832 మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం రూ.255 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా 46,044 మందికి, ఈడబ్లూఎస్ సామాజిక వర్గానికి చెందిన 45,772 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా అదే సామాజిక వర్గానికి చెందిన 11,016 మందిని ఎంపిక చేయనున్నారు. ఇప్పటికే లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం చివరి దశకు చేరుకుంది.

**90 రోజుల పాటు శిక్షణ...ఉచితంగా కుట్టు మిషన్లు**

మహిళలకు భవిష్యత్తుపై భరోసా లభించేలా టైలరింగ్ లో శిక్షణ ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. 90 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగనుంది. తూతూ మంత్రంగా కాకుండా టైలరింగ్ లో నిష్ణాతులైన వారితో మహిళలకు శిక్షణివ్వనున్నారు. నేటి అభిరుచులకు అనుగుణంగా దుస్తుల తయారీలో ఈ శిక్షణ కొనసాగనుంది. శిక్షణ అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేయనున్నారు. శిక్షణ ద్వారా ప్రావీణ్యం పొందిన మహిళలు సొంతంగా ఆదాయ ఆర్జిస్తూ, తమ కుటుంబాలకు తద్వారా సమాజానికి ఆసరాగా నిలవ్వాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ధ్యేయం.

**మహిళల ఆర్థిక స్వేచ్ఛకు మరెన్నో పథకాలు**

సంపద సృష్టిలో మహిళలను భాగస్వాములను చేసేందుకు చంద్రన్న ప్రభుత్వం వారిని వివిధ వృత్తులను ప్రోత్సహిస్తోంది. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేవలం టైలరింగ్ శిక్షణతోనే సరిపెట్టకుండా ఈవెంట్ మేనేజ్ మెంట్ నిర్వహణ యూనిట్ల ఏర్పాటులోనూ మహిళలకే ప్రాధాన్యమిస్తున్నారు. వాటితో పాటు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా అమలు చేసే స్వయం ఉపాధి పథకాల అమలులోనూ మహిళలకు అవకాశం కల్పిస్తున్నారు. డెయిరీ, గొర్రెల వంటి యూనిట్లతో పాటు జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటులోనూ ముందుకొచ్చిన మహిళా లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

**చంద్రన్న పాలనలో మహిళా సంక్షేమం: మంత్రి సవిత**

సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని నమ్మిన వ్యక్తి సీఎం చంద్రబాబునాయుడు అని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చిల్లర దుకాణాలు, కుట్టు శిక్షణ, అగరబత్తీలు, పామాయిల్ తదితర చిన్నపాటి వ్యాపారాల వైపు నడిపిస్తూనే... ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలు, మంగళగిరి, ధర్మవరం చీరలు, పూతరేకులు, చెక్క బొమ్మలు, పిల్లల ఆట బొమ్మల తయారీలో భాగస్వాములను చేస్తోందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల ఎనిమిదో తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,02,832 మహిళలకు టైలరింగ్ శిక్షణ అందజేసి, కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సీఎం చంద్రబాబు నాయుడు లక్షసాధనలో భాగంగా తమవంతు సంపద సృష్టిలో భాగస్వాములు కావాలని మంత్రి సవిత కోరారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ సస్పెన్షన్



మొదటిపేజీ తరువాయి

అమరావతి

దాని సమావేశాల్లో దేశాన్ని కించపరుస్తూ.. బ్రిటిషర్లను కీర్తిస్తూ ప్రసంగాలు చేశారని ఎప్పుడో ఫిర్యాదులు వచ్చాయి. సునీల్‌కుమార్ రాష్ట్రంలో ఏ ఐపీఎస్ అధికారి వెళ్లనన్ని సార్లు విదేశాల్లో పర్యటిం చారు. బినామీ పేర్లతో ఆయనకు విదేశాల్లో వ్యాపారాలు ఉన్నట్లు ఫిర్యాదులు అందాయి. కొన్ని ఆధారాలు కూడా సంపాదించిన సర్కారు.. అనుమానిత వ్యవహారాల సమాచారాన్ని సేకరిస్తోంది. ఏ దేశ విమానం ఎప్పుడు ఎక్కారు.. అనుమతి తీసుకున్న దేశానికి కాకుండా మరో దేశానికి వెళ్లడంలో ఆంతర్యమేంటి.. ఇతర వ్యవహారాలు.. లావాదేవీలపై కూపీ లాగుతోంది.

**విదేశీ పర్యటనలు ఇలా..**

2019 డిసెంబరు నుంచి సునీల్‌కుమార్ విదేశీ పర్యటనలు మొదలయ్యాయి. నాటి నుంచి గత ఏడా ది మార్చిలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేవరకు పలుమార్లు అంతర్జాతీయ విమానాల్లో చేసిన ప్రయాణాల్లో అనుమతి తీసుకున్న దేశాలకు, ఆయన వెళ్లిన దేశాలకు పొంతన లేదు. 2019 డిసెంబరు 21 నుంచి 2020 జనవరి 4వరకూ అమెరికా వెళ్లేందుకు అనుమ తి తీసుకుని.. ఇంగ్లండ్ వెళ్లినట్లు సిసోడియా నేతృత్వంలోని కమిటీ గుర్తించింది. 2021 అక్టోబరులో అనధికారికంగా యూఏఈ వెళ్లారు. 2022 డిసెంబరు 14న జార్జియా వెళ్లేందుకు అనుమతి తీసుకుని.. యూఏఈకి కూడా వెళ్లారు. 2023 ఫిబ్రవరి 1న ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోకుండానే హైదరాబాద్‌లో అంతర్జాతీయ విమానం ఎక్కి వెళ్లి నెల రోజుల పాటు అమెరికాలో ఉన్నట్లు కమిటీ నిర్ధారించింది. 2023 సెప్టెంబరులో అనుమతి లేకుండా స్వీడన్ వెళ్లినట్లు తేలింది. 2024 మార్చిలో జార్జియా వెళ్లేందుకు ప్రభు త్వం అనుమతిచ్చింది.. అయితే యూఏఈ వెళ్లినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా.. ఈ వ్యవహారం లో ఈడీ కూడా త్వరలో రంగంలోకి దిగే అవకాశాలు న్నాయి. విదేశీ నిధులను మతమార్పిడి సంబంధ కా ర్యక్రమాలకు ఖర్చుచేశారన్న ఫిర్యాదులపై ప్రభుత్వం ప్రాథమికంగా విచారణ జరిపింది. ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరిపారని గుర్తించింది..

# పాపం.. పోసాని

**విజయవాడ :** దక్షిణాదిన రాజకీయాలు సినిమాలు ఒకటిగా కలిసిపోయి చాలా దశాబ్దాలే దాటింది. సినిమాల నుండి వచ్చిన ఎంజీఆర్ ఎన్టీఆర్ జయలలిత పవన్ కళ్యాణ్ వంటి వారు ఉన్నత పదవులు అధిరోహించారు. ఎమ్మెల్యేలు కేంద్ర మంత్రులైన వాళ్ళు అయితే చాలామందే ఉన్నారు. జనాల్లో సినిమా వాళ్ళకు ఉండే క్రేజ్ వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ రాజకీయంగా తమకు ఉపయోగపడుతుందని పార్టీలు సినీ రంగంతో వీలైనంత దగ్గరగా ఉండే ప్రయత్నం చేస్తాయి. కాంగ్రెస్ బిజెపి లాంటి జాతీయ పార్టీల నుండి ప్రాంతీయ పార్టీల వరకు ఎవరు దీనికి అతీతులు కాదు. అయితే ఈ విషయంలో వైసిపి పూర్తిగా వెనకబడిందనే చెప్పాలి. వైసిపి మద్దతుదారుడుగా ఉన్న పోసాని కృష్ణ మురళి అరెస్టు అయితే కనీసం ఒక్కరంటే ఒక్కరు కూడా టాలీవుడ్ నుంచి స్పందించలేదు. నిన్న మొన్నటి వరకు అధికారం లో పార్టీకి ఇలాంటి దుస్థితి ఏర్పడడం వెనక స్వయంకృతాపరాధాలే ఉన్న ఎక్కువ ఉన్నాయనే చర్చ నడుస్తుంది. ముఖ్యంగా టాలీవుడ్ కోణం లో వైసిపి ఒంటరి అయిపోయిందన్న వాదన బలపడుతోంది స్వయంగా సినిమా నుండి వచ్చిన ఎన్టీఆర్ పెట్టిన పార్టీ కావడం టాలీవుడ్ తో ఆద్యంతం మంచి రిలేషన్ మెయింటైన్ చేయడం టిడిపికి స్వతహాగా కలిసివచ్చే బలాలు. సామాజిక వర్గం పరంగా టిడిపి అప్రోచ్ పరంగా టాలీవుడ్ లో టిడిపి కి సానుభూతిపరులు చాలామంది ఉన్నారు. ఎంత ఎలా అంటే 2019 ఎన్నికల తర్వాత పూర్తిగా కుదలైపోయింది టిడిపి అనే ప్రచారం జరుగుతున్న సమయంలోనూ కొంతమంది టాలీవుడ్ పెద్దలు స్టార్లు టిడిపి వెంటే ఉన్నారు. అశ్విని దత్ మురళీమోహన్ లాంటి బడా ప్రొడ్యూసర్లు స్వయంగా టిడిపి పార్టీ సభ్యులు. రాఘవేంద్రరావు, బోయపాటి లాంటి వాళ్ళు అయితే టిడిపి కోసం పని చేసిన చరిత్ర కలిగిన వాళ్లు. జగన్ ప్రభుత్వం చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు చాలామంది ఆయనకు మద్దతుగా మాట్లాడిన వాళ్లే ఉన్నారు. ఎన్టీఆర్ తనయుడు టాలీవుడ్ టాప్ స్టార్ లలో ఒకరైన నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం టిడిపి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు టాలీవుడ్ లో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న మెగా ఫ్యామిలీ నుండి పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. చిరంజీవి మొదలుకొని మొత్తం మెగా ఫ్యామిలీ లో హీరోలు అందరూ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు నైతిక మద్దతు ఇస్తున్నారు. పవన్ పిలిస్తే జనసేన వైపు రావడానికి టాలీవుడ్ లో కొంతమంది రెడీగా ఉన్నట్టు ఇంటర్వ్యూలో చెబుతూ ఉంటారు. టాలీవుడ్ నిర్మాత పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు ప్రస్తుతం జనసేనలో చాలా యాక్టివ్ గా ఉన్నారు. అల్లు అర్జున్ తో ఫ్యామిలీకి విభేదాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతున్న బహిరంగంగా రెండు కుటుంబాల హీరోలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న సంఘటనలు ఎప్పుడు ఎదురు కాలేదు. రాజీవ్ గాంధీ రిక్వెస్ట్ రాజకీయాల్లోకి వచ్చిన సూపర్ స్టార్ కృష్ణ అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్కు బలమైన సపోర్టుగా నిలిచారు. ఇప్పటికీ పాతకాలం ఆర్టిస్టుల్లో కాంగ్రెస్ సానుభూతిపరులు ఉన్నారు. వైయస్సార్ బతికున్నప్పుడు జయసుధ ప్రజారాజ్యం విలీనమైన తర్వాత చిరంజీవి కాంగ్రెస్ లోనే కొంతకాలం కొనసాగారు. బిజెపిలోనూ సినిమా స్టార్లు బాగానే ఉన్నారు. అయితే ఈ సంఖ్య నార్తులో ఎక్కువ. తెలుగు రాజకీయాల్లోనూ గతంలో కోట శ్రీనివాసరావు లాంటివాళ్లు బిజెపి తరఫున ఎమ్మెల్యేలు కూడా అయ్యారు. ప్రస్తుత ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధ్రీశ్వరి సైతం సినీ కుటుంబం నుంచి వచ్చినవారే. డైరెక్ట్ గా బీజేపీలో చేరకపోయినా సైదాంతిక పరంగా ఆ పార్టీకి మద్దతు ఇచ్చే సినీ ప్రముఖులు సినీ రంగంలో బాగానే ఉన్నారు.మొదటినుంచి వైసిపి సినీ ప్రముఖులనాకట్టుకోవడంలో విఫలం అవుతూనే వచ్చింది. రాజశేఖర్ జీవిత లాంటి వాళ్ళు మొదట్లో వైసీపీలో చేరినా చాలా తొందరగానే బయటికి వచ్చేసారు. అక్కడి వ్యవహారాలు తమకు సూట్ కావని బహిరంగంగానే ప్రకటన ఇచ్చారు. 2019 ఎన్నికల్లో మద్దతు ఇచ్చిన మంచు మోహన్ బాబు కూడా కొద్ది కాలానికి దూరం అయిపోయారు. ఇక సినిమా ఇండస్ట్రీ పై జగన్ ప్రభుత్వం అధికారం చెలాయించాలని చూసిందనే విమర్శలు టాలీవుడ్ నుంచి వినబడతాయి. చిరంజీవి, ప్రభాస్, మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లను తన ఇంటి ముందు నడిపించి అవమానించారని ఒక వర్గం ఆరోపిస్తూ ఉంటుంది. సినీ నటుడు పృథ్వీ కి ఎస్వీబీసీ చైర్మన్గా పదవి ఇచ్చినా ఆయన ఆరోపణలు ఎదుర్కొని బయటకు వచ్చేసారు. తనపై వైసీపీలో కుట్ర జరిగిందనేది ఆయన వెర్షన్. ప్రస్తుతం జనసేనలో ఆయన కొనసాగుతున్నారు. ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ఆలీ 2024 ఫలితాలు తర్వాత జగన్ కి బై బై చెప్పేశారు. పార్టీలో చేరకపోయినా మద్దతు దారుడు గా కొనసాగిన పోసాని కూడా ప్రత్యక్ష రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్టు ఎన్నికల తర్వాత ప్రకటించారు. అప్పట్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబు లోకేష్ లపై తీవ్రమైన పదజాలంతో ఆయన చేసిన ఆరోపణలు ఇప్పుడు ఆయన అరెస్టు అయ్యేలా చేశాయి. కానీ విచిత్రంగా టాలీవుడ్ నుంచి ఆయనకు మద్దతుగా ఒక్కరంటే ఒక్కరు కూడా బయటకు వచ్చి మాట్లాడింది లేదు. పోసాని మాట ఎలా ఉన్నా అసలు వైసీపీ పార్టీనే టాలీవుడ్ నుంచి మద్దతు కోల్పోయిందనేది విశ్లేషకులు చెబుతున్న మాట. జగన్ ఫోటో తోటే ఎన్నికల్లో గెలుస్తాం తప్ప వేరే ఎట్రాక్షన్ స్టార్ పవర్ అవసరం లేదంటూ గతంలో వైసీపీ కీలక నేతలు చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీని టాలీవుడ్కు దూరం చేశాయని సినీ రంగ ప్రముఖులు చెబుతూ ఉంటారు. ప్రస్తుతం యాంకర్ శ్యామల లాంటి ఒకరిద్దరు మాత్రం వైసీపీతో ఉన్నా ముందు వరుసలో ఉండే స్టార్లెవరూ వైసిపిలో లేరు. నందమూరి, మెగా ఫ్యామిలీలకు సొంత పార్టీలు ఉన్నాయనుకున్నా ప్రభాస్ మహేష్ బాబు లాంటి టాప్ స్టార్లైతే రాజకీయాల వాసనే దగ్గరకు రానివ్వరు. స్టార్ల విషయం పక్కన పెట్టి ఇతర ప్రముఖులు వైసిపి వైపు రావడానికి అక్కడి ఉన్న పరిస్థితులు అడ్డుపడుతున్నాయి అన్నది అంతర్గత సమాచారం. సినిమా వాళ్ళతో కలిసి ముందుకు వెళ్లడానికి అనువుగా ఉండాల్సిన సమన్వయం వైసీపీలో లేదనేది ఎక్కువగా వినబడుతున్న మాట. మరి వైసీపీ పెద్దలు ఈ విషయాన్ని పట్టించుకుంటారు లేదో చూడాలి.

# కౌంటింగ్..టైమ్


-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థుల పక్షాన ఏజెంట్లు సైతం కౌంటింగ్‌కు హాజరవుతారు. ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ కాస్త సుదీర్ఘంగానే కొనసాగబోతోంది.

పట్టభద్రుల నియోజకవర్గ ఓట్లను సోమ వారం లెక్కించనున్నారు, గత నెల 27న పోలింగ్ జరగ్గా 2 లక్షల 18 వేల 902 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నిక లను అత్యంత ప్రతిష్టాత్మకంగా అ?ధికార పక్షం భావిస్తోంది. పోలింగ్ సమయంలోనే నువ్వానేనా అనే ప్రచారం సాగింది. ఈ నేప?థ్యంలో గత ఐదురోజులుగా పోటీ చేసిన 35 మంది అభ్యర్థులతో పాటు, వారి అనుచరులు ఫలితం కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. సాధారణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ పట్టభద్రుల నియోజక వర్గంలో ప్రాధాన్యతా ఓటు ప్రకారం కొనసాగు తుంది. ఈ ప్రక్రియ అత్యంత సంక్లిష్టం కావడం తో కౌంటింగ్ సిబ్బందికి తగినంత శిక్షణ ఇచ్చా రు. సోమవారం ఉదయం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఉదయం 6.30 గంటలల్లోపే నిర్దేశిత ప్రాంతాలకు చేరుకోవా ల్సిందిగా సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది, టేబుల్స్ సూపర్‌వైజర్లు, రోల్ ఇన్‌చార్జులు, పర్యవేక్షణాధికారులు తమ పరిధిలో బాధ్యతలు నిర్వర్తించాల్సిందిగా ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు తెరిచే సమయంలో, కట్టలు కట్టడం, ఆ తర్వాత లెక్కించే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాల్సిందేనని ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ మేరకు జూమ్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించి మార్గనిర్దేశం చేశారు.

**షిఫ్టుల వారీగా సిబ్బంది..**

సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈ నేప??థ్యంలోనే దాదాపు 2లక్షలకు పైగా బ్యాలెట్ పత్రాలను లెక్కించాల్సి ఉంది. అందుకే ఉదయం 8 గంటల నుంచే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభిస్తారు. తొలుత మొత్తం పోలైన ఓట్లలో చెల్లుబాటు కాని ఓట్లను గుర్తిస్తారు. ఇవి పోను, మిగిలిన ఓట్లను ప్రాధాన్యత క్రమంలో ఏ అభ్యర్థికి దక్కాయో వరుసగా లెక్కిస్తారు. ఈ ప్రక్రియ యావత్తు కొనసాగడా నికి కాస్త సమయం పడుతుంది. ఓట్ల లెక్కింపు నిరవధికంగా కొనసాగడానికి వీలుగా లెక్కింపు సిబ్బంది, అధికారులను షిఫ్టుల వారీగా నియమించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పోలైన 2లక్షల18వేల902 ఓట్లను ఒక కొలిక్కి తేవాలంటే ఒకరోజంతా పడుతుందని భావిస్తున్నారు. ఏలూరు సర్ సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళా శాలలో జరిగే ఓట్ల లెక్కింపునకు 28 టేబుళ్లు.. .17 రౌండ్లుగా ఉండేటట్లు నిర్దేశించారు. దీనికి అను గుణంగా అన్నీ ఏర్పాట్లు చేశారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 35 మంది అభ్య ర్థులు పోటీ చేసినందున ఆ మేరకు మరింత అప్రమత్తం అయ్యారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. ముందుగా చెల్లని ఓట్లను తొలగించడం, మిగతా ఓట్లను కట్టలుగా కట్టి టేబుల్‌కు వెయ్యి చొప్పున మొత్తం 28 టేబుళ్లకు కలిపి 28వేల వేల ఓట్లు లెక్కిం చడం ఆరంభిస్తారు. ఇలా 17 రౌండ్లు లెక్కింపు కొనసాగబోతుంది. రాత్రి పొద్దుపోయే సమయానికి కూడా ఈ ముందస్తు ప్రక్రియ ఒక్క కొలిక్కి రాగలదని, ఆ తర్వాతే అసలు సిసలైన ఓట్ల లెక్కింపు గాడినపడ నుందని అంచనా వేస్తున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆసాంతం పదేపదే సరిచూసుకోవాల్సి ఉంటుంది. ఇప్పుడున్న అధికారిక అంచనాల ప్రకారం లెక్కింపు ఒక కొలిక్కి వచ్చేసరికి దాదాపుగా 36 గంటలు దాటి సమయం పట్టే అవకాశం ఉంది.



**సర్వం సిద్ధం : కలెక్టర్**

ఎమ్మెల్సీ ఎన్నికలకు కౌంటింగ్‌కు సర్ సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అ?ధికారి వెట్రి సెల్వి తెలిపారు. ఆదివారం కౌంటింగ్ ఏర్పా ట్లను ఆమె అధికారులతో కలిసి పర్యవేక్షించా రు. ఎలాంటి తప్పిదాలు లేకుండా సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం అవుతుందని, లెక్కింపు రెండు రోజులు సమయం పట్టే అవకాశం ఉందన్నారు. మూడు షిఫ్టుల్లో 700 మంది సిబ్బందిని నియమించామని, 28 టేబుళ్లు, 17 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుం దన్నారు. జేసీ ధాత్రి రెడ్డి, డీఆర్వో వి.విశ్వే శ్వరరావు, ఏఎస్పీ నక్కా సూర్యచంద్రా రావు పాల్గొన్నారు.

**మద్యం దుకాణాలు మూసివేత**

ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సోమ వారం ప్రారంభం కానున్న నేప?థ్యంలో జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి మద్యం దుకాణాలు మూతపడ్డాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాల మేరకు ఏడు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 141 మద్యం దుకాణాలు, బార్లు, 152 కల్లు దుకాణాలు మూయిం చామని ఏలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆనాల ఆవులయ్య తెలిపారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు మద్యం అమ్మకాలు జరగకుండా డ్రై డే పాటి ంచాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ ఉత్తర్వులు డిస్టిలరీలు, మద్యం డిపోలు, ఇతర వాటికి కూడా వర్తిస్తాయన్నారు. అన్ని షాపులకు దగ్గరుండి సీళ్లను వేయిం చామని, ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు తప్పవని, వారి లైసెన్సు లను రద్దు చేస్తామని హెచ్చరించారు.

**మూడంచెల భద్రత..**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు సందర్భంగా సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద ఎస్పీ కొమ్మి శివ ప్రతాప్ కిశోర్ పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు షిఫ్టులుగా ఈ బందోబస్తు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నారు. మొత్తం 400 మందిని పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించారు. ఆరుగురు డీఎస్పీలు, 16 మంది సీఐలు, 45 మంది ఎస్ఐలు, 333 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను నియమించారు. షిఫ్టుకు 200 మంది వంతున విధులు నిర్వర్తించనున్నారు. మూడంచెల భద్రతా వలయంలో ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీస్‌యాక్టు 30, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 (సీఆర్‌పీసీ 144) ప్రజా భద్రత దృష్ట్యా విధించా రు. కౌంటింగ్ ప్రాంతా ల్లో సీసీ కెమెరాల నిఘా తో పాటు డ్రోన్ కెమెరా లతో కౌంటింగ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఎప్పటికప్పుడు అవసర మైన చర్యలను చేపట్టనున్నారు.

## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు దాని ప్రకారమే నడుచుకుంటున్నా: రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్ రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి

వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ

ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీడియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పనిచేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు.



# ఘనంగా సిల్వర్ జూబ్లీ మహోత్సవం

**- రెవ ఫా.డా.మైఖేల్ అలెక్స్ జయరాజ్**



**డోర్నకల్ స్వర్ణ సాగరం మార్చి 02**

రేవ.ఫాదర్.డాక్టర్ మైఖేల్ అలెక్స్ జయరాజు, ఫాదర్‌గా 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ మహోత్సవము ఆదివారం ఘనంగా నిర్వహించారు. డోర్నకల్ పట్టణంలోని స్థానిక పునీత రాయప్ప, చిన్నప్ప దేవాలయంలో సిల్వర్ జూబిలి మహోత్సవ వేడుకలను నిర్వ హించారు. వివిధ చర్చిల పాస్టర్లు, మత పెద్దలు, వారి కుటుంబ సభ్యులు, నాయకులు, ఫాదర్ మైఖేల్ అలెక్స్ జయరాజును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మైఖేల్ హృదయరాజ్, సెయింట్ ఆగ్నేస్ పాఠశాల కరస్పాండెంట్ అంటోనీ, ప్రిన్సిపల్ హెలెన్ రాణి, మైఖేల్ కుటుంబ సభ్యులు వివిధ చర్చిల పాస్టర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్ల అరెస్ట్



**స్వర్ణసాగరం, సూళ్లూరుపేట/తడ మార్చి 2 :**

తడ మండలంలోని శ్రీ సిటీ ఆంధ్ర తమిళనాడు ఇరు రాష్ట్రాల సరిహద్దు కావడంతో గంజాయి ముఠాలు ఆసరాగా మల్చుకుంటుందని గుర్తించి సోదాలు చేపడుతున్నారు.ఈ మధ్యకాలంలో అక్రమ రవాణా మరియు అక్రమ గంజాయి తరలింపు పై హోంశాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని గంజాయి నిర్మూలన కొరకు అడ్డదారులు తొక్కే అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించింది.ఎక్కడికక్కడ అక్రమ గంజాయి తరలింపు కేటుగాళ్లను అదుపులోకి తీసుకుంటున్న,అక్రమార్కుల ఆగడాలు మాత్రం ఆగడం లేదు.ఎప్పటికప్పుడు కొత్త ప్రణాళికలతో అక్రమరావాణాలకు అడ్డదారులు తొక్కుతు గంజాయి ముఠాలు తరలిస్తూనేవున్నాయి. తడ మండలం శ్రీ సిటీ జీరో పోయిన్ తమిళనాడు రాష్ట్రానికి అతి సమీపంలో ఉన్నందున అక్రమ గంజాయి తరలింపుకు అనువుగాపుడటాన్ని గుర్తించి గంజాయి ముఠాలు అడ్డాగా మలుచుకోవడానికి గుర్తించిన పోలీసులు తరచూ సదలతో ఉక్కు పాదం మోపుతున్నారు.ఈ క్రమంలో ఆదివారం నాడు తడ పోలీసులు జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు సోదాలు నిర్వహిస్తుండగా తమిళనాడుకి చెందిన ముగ్గురు గంజాయి స్మగ్లర్లను ఉ 4గంసాంలో ముగ్గురు వ్యక్తుల కదలికలు అనుమానంగా ఉండటాన్ని గమనించిన పోలీసులు వారిని సూళ్లూరుపేట సీఐ.యం.మురళి కృష్ణ విచారించారు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో అదుపులోకి తీసుకోమని తడ ఎస్సై.కె.కొండప నాయుడు,సిబ్బందిను ఆదేశించారు.వివరాలు తడ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించిన సూళ్లూరుపేట సిఐ తడ మండలం శ్రీ సిటీ జీరో పాయింట్ వద్ద ఆదివారం ఉ 4 గం సమయంలో జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ఎస్పీ వీ.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు ముగ్గురు నిందితులు కే.వడివేలు అలియాస్ వేలు (43),ఏ.హరీష్ (22),బీ కార్తికేయ అలియాస్ కార్తీ (19)గా గుర్తించినట్లు తెలిపారు. వారి వద్ద ఉన్న బ్యాగులను స్వాధీనపరుచుకుని సోదాలు చేపట్టగా.బ్యాగుల్లో 10కేజీల గంజాయి మరియు ఒక సెల్ ఫోను గుర్తించి వాటిని స్వాధీన పరుచుకున్నట్టు తెలిప్యారు.ఈ గంజాయిను చెన్నైకు తరలిస్తున్నట్టు నిందితులు వెల్లడించినట్టు పేర్కొన్నారు.తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించి నిందితులపై ఎన్.డి.పి.ఎస్.యాక్ట్ మరియు పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు వెల్లడించిన సూళ్లూరుపేట సిఐ యం.మురళీకృష్ణ తెలిప్యారు.సోదరులు తడ ఎస్సై కే కొండప్ప నాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారుని తెలిప్యారు.

**గత 40 సంవత్సరాలుగా మొగిలి**

# బ్రహ్మ రథోత్సవాన్ని నడుపుతున్న నరసింహారాజు

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చ్ 2**





చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని మొగిలి గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా 9వ రోజు ఆదివారం బ్రహ్మరథోత్సవాన్ని బెంగళూరుకు చెందిన ఆక్స్ఫర్డ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ మరియు చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ నర్సరాజు కుమారుడు నరసింహారాజు( రమేష్ రాజు) గత 40 సంవత్సరాలకు పైగా వంశపారంపర ధర్మకర్తలు బంగారుపాళ్యం మాజీ జమిందార్ సుబ్బరామప్ప నాయని వారు, జమీందారు వంశస్థులు విజయకుమార్, జమీందారు అ వంశస్థుల ఆధ్వర్యంలో బ్రహ్మరథోత్సవాన్ని సొంత వ్యయంతో ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం మొగిలీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవానికి మొదటి పూజ నిర్వహించి జమీందారీ వంశస్థులతో కలిసి నరసింహారాజు పూజా కార్యక్రమం నిర్వహించి రతాన్ని లాగి ప్రారంభించారు. ఈ సందర్భంగా జమిందర్ వంశస్థులు మాజీ చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా మాట్లాడుతూ మొగిలి ఆలయ అభివృద్ధికి పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చునని కోరారు.మొగిలీశ్వర ఆలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయ ధర్మకర్త ఎంబి విజయకుమార్ ఆలయ ఈఓ మునిరాజులు కోరారు. అనంతరం బ్రహ్మరథోత్సవాన్ని నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు చేసి భక్తులకు కనువిందు చేసి దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ అధికారులు భక్తులకు పసుపు కుంకుమతోపాటు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ బ్రహ్మ రథోత్సవానికి తమిళనాడు కర్ణాటక ఆంధ్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొగిలీశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# జల శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన పైమాఘం సుగునాకర్ రెడ్డి

**స్వర్ణసాగరం తవణంపల్లె మార్చ్-2**

కుల మతాలు రాజకీయ పార్టీలకతీతంగా జన్మభూమిని తన వంతు అభివృద్ధి చేస్తున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయ మాజీ చైర్మన్ పైమాగం సుగుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం పూతలపట్టు నియోజకవర్గంలో తన సొంత నిధులతో 20 జలశుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి 17 జలశుద్ధి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అరగొండ మేజర్ పంచాయతీ బీసీ కాలనీలో ఏర్పాటుచేసిన జలశుద్ధి కేంద్రాన్ని మాజీ సర్పంచ్ కరీంతో కలిసి పైమాగం సుగుణాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను తమిళనాడు కర్ణాటక తెలంగాణ తదితర రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో కూడా ప్రముఖ కంపెనీలతో వ్యాపార లావాదేవీలు నిర్వహించడం జరిగిందన్నారు. జన్మభూమి స్ఫూర్తితో పుట్టిన గ్రామానికి ఏదో చేయాలనే తలంపుతో 30 సంవత్సరాలుగా సొంత నిధులు హెచ్చించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మొదటగా అరగొండలో అపోలో ఆసుపత్రి నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందించి ఏర్పాటు చేయడానికి చేయూతనిచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం సర్వ మత సామరస్యాన్ని ప్రోత్సహించేందుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పై మాగంలో శ్రీరామ దేవస్థానం కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములు చేసి సామూహిక వివాహాలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే మసీదు నిర్మాణానికి తన వంతు సహకారం అందించామని పేర్కొన్నారు. అర్ధగిరి వీరాంజనేయస్వామి దేవస్థానం స్థల పురాణాన్ని తెలుసుకున్న తాను స్వామి వారి మహిమను నలు దిశల సాటేందుకు కృషి చేశానన్నారు. ఆలయంలో స్వయంగా వెలసిన సంజీవరాయని పుష్కరిణిలో నీటిని సేవించిన అందులో మట్టిని ఒంటిపై రాసుకున్న సర్వ వ్యాధులు నయం అవుతాయని పేరుపొందిన వైద్యులసే తెలుసు కొని ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. దీన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం చేసిందని పైమా గం సుగుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. దీని ద్వారా ప్రత్యక్షంగాను పరోక్షం గానూ అరగొండ ప్రాంతం అభివృ ద్ధి దిశగా పయనిస్తుంది అని వెల్లడించారు.అలాగే నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ప్రజలుకు శుద్ధమైన జలాలను అందించే లక్ష్యంగా 20 జలశుద్ధి కేంద్రా లను ఏర్పాటుకు తలపెట్టి 17 పూర్తి చేసి ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు మూడు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వాటిని తొందరలో పూర్తి చేస్తామని పైమాగం సుగుణాకర్ రెడ్డి వెల్లడించారు. 30 ఏళ్లుగా ఎలాంటి ప్రతిఫ లం ఆశించకుండా జన్మభూమికి తాను చేయగలిగినంత చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ కరీం మాట్లాడుతూ జన్మభూమి అభివృద్ధి చేసేందుకు తన వ్యాపారాలను ప్రక్కన బెట్టి అరగొండకు పైమాగం సుగుణాకర్ రెడ్డి వచ్చి సేవ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కోట్ల రూపాయ లు సంపాదించిన ప్రముఖులు ఉన్న సుగుణాకర్ రెడ్డి లాంటి వారు మన ప్రాంతంలో జన్మించడం మనం ప్రాంతం చేసు కున్న అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన స్ఫూర్తితో పలువురు దాతలు ముందుకు వస్తున్నారని ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపక్రమిస్తున్నట్లు కరీం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు దొరై ప్రశాంత్ కుమార్ టిడిపి నాయకులు లోకేష్ చేరాల చలపతి నాగరాజు మారు కొండయ్య తో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**నాకున్న హోదా సంపద**

# అంబేద్కర్ పెట్టిన భిక్ష

**సమాజం నుంచి నాకు ఏమొచ్చిందో తిరిగి సమాజానికే ఇస్తున్న**

**ఉన్నతంగా ఎదగాలి సమాజానికి సేవ చేయాలి**

**- కిసాన్ పరివార్ సీఈవో వివేక్**



**స్వర్ణసాగరం డోర్నకల్ మర్చి 02**

డోర్నకల్: విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి కన్న తల్లిదండ్రులకు,దేశానికి సేవలందించాలని కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల్లో కస్తూర్బా,మైనార్టీ పాఠశాలలో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వందలాదిమంది విద్యార్థులకు ప్యాట్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఉన్నతంగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, మైనార్టీ కాలేజ్ ప్రిన్సిపల్ దాసరి స్వప్న, డోర్నకల్ మండల ఇన్చార్జి రామ్మూర్తి, సిరోలు మండల ఇన్చార్జి విష్ణు, శివ వర్మ నాయక్, సూర్య ప్రకాష్, తదితరులున్నారు.

# కలాపిపాశి దొరైను

## ఘనంగా సత్కరించిన ఫరీద్ బాబా, సిద్దయ్యలు



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 02**

తిరుమల తిరుపతి దేవస్థానంలో క్యాషియర్‌గా విధుల్లో చేరి, అంచలంచలుగా ఎదిగి దేవస్థానం ఉద్యోగులు, యాత్రికుల సర్వీస్ చైర్మన్‌గా, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా పని చేసి పదవీ విరమణపొంది అనంతరం కళారంగం పట్ల తన అభీష్టంతో సాంస్కృతిక రంగాన్నీ తన జీవనంలో భాగస్వాంగావించిన గొప్ప కళాతపస్వి ఆర్. దొరస్వామి అనే తిరుపతి దొరై. 1970లో అటు తిరుమల తిరుపతి దేవస్థానంలో క్యాషియర్‌గా విధుల్లో చేరి, అంచలంచలుగా ఎదిగి దేవస్థానం ఉద్యోగులు, యాత్రికుల సర్వీస్ చైర్మన్‌గా, అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా పనిచేసి పదవీ విరమణ పొంది, మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారు. అలాగే ఇటు కళారంగం పట్ల తనకున్న మక్కువకు మక్కుపోకుండా 1984 నుంచి రేడియో ఆర్టిస్టుగా శ్రోతలకు తన గొంతు వినిపిస్తూ, సినిమా, సీరియల్స్ లోనూ నటిస్తూ ప్రతిభగల కళాకారుడిగా ఎంతో పేరు, గుర్తింపు పొందుతున్నారు. ఇప్పటి వరకు ఆయన ఈ టివిలో "ఆడదే ఆధారం, ఎన్నెన్నో జన్మల బంధం", మాటీవీలో "అగ్నిపూలు", జెమినీ టీవీలో "అరుంధతి", జీ టీవీలో లైవ్ సీరియల్ ఆర్టిస్ట్‌గా కొనసాగారు. 120కి పైగా తెలుగు సినిమాల్లో నటించారు. వాటిలో "లెజెండ్", "భరత్‌అనునేను", "తేజ్ ఐలవ్‌యు", "ఒరేయ్ రిక్షా, పెళ్లి కానుక" తదితర చిత్రాల్లో నటించారు. సినిమా, సీరియల్స్ ప్రముఖ నటుడు, తిరుమల తిరుపతి దేవస్థానంలో మంచి పేరున్న విశ్రాంత అధికారి అయిన తిరుపతి దొరైను రేణిగుంటకు చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ షేక్ ఫరీ ద్ బాబా, భారత్ యానాది గిరిజన రక్షణ సంఘం జాతీయ అధ్యక్షులు సిద్దయ్య పువ్వుల ఆదివారం తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పేరు, ప్రఖ్యాతి పొందిన ఓ గొప్ప విశ్రాంత ఉద్యోగి, ప్రముఖ కళాకారుడిని గౌరవించుకోవడం తమ అదృష్టంగా భావి స్తున్నామని, తిరుపతి దొరై మరెన్నో సినిమాలు, సీరియల్స్‌లో నటించడానికి అవకాశాలు పొందాలని, నటుడిగా ఆయన తిరుపతి ఖ్యాతిని మరింత పెంచాలని కోరారు.

# జనసేన ఆవిర్భావ పోస్టర్ ఆవిష్కరణ



**ముత్తుకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 2**

జనసేన పార్టీ ఆవిర్భావ పోస్టర్ నుఆదివారం ముత్తుకూరులో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 నుంచి అలుపెరుగని పోరాటం చేసి అవమానాలు కేసులు ఆటుపో ట్లను తట్టుకొని కూటమిలో కీలక పాత్ర పోషించడం పట్లఆయన శుభాకాంక్షలు తెలిపారు. గాజు గ్లాసు ఎన్నికల సంఘం కేటాయించడం పట్ల ఈనెల 14న పిఠాపురంలో జరగ బోయేవిజయోత్సవసభలో ప్రజలు అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముత్తుకూరు సీనియర్ నాయకులు రహీం బొల్లా అశోక్ ఎస్ శ్రీహరిగిరీష్ అఖిలేష్ గౌడ్ పి కిషోర్ కే మస్తాన్ రెహమాన్ తేజ వెంకీ అశోకు సుమంత్ తదితరులు పాల్గొన్నారు

**50 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో..**

# బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌కు శంకుస్థాపన



**స్వర్ణసాగరం, దొరవరిసత్రం**

దొరవారిసత్రం మండలంలో ఆదివారం స్థానిక శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ 50 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య వైద్యానికి ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో గాడితప్పిన పాలనను సరిచేస్తూ, రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పదంలో నడిపిస్తూ ముందుకు వెళ్తున్నారని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని, రాష్ట్ర పగ్గాలు నారా చంద్రబాబు నాయుడు చేతికి వెళ్లిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి ముందుకు దూసుకు వెళ్తుందని, రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడుకి సహాయ సహకారాలు అంది ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో దొరవారిసత్రం తెదేపా మండల అధ్యక్షులు పేమ్మసాని శ్రీనివాసులు నాయుడు, మండల అధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, తెదేపా పెళ్లకూరు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మాజీ యమ్‌పిపి, ఇటిగుంట వెంకట రత్నయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన**

# ఫోటో జర్నలిస్టుకు రూ.10వేల ఆర్థికసహాయం

**కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్...**



**స్వర్ణసాగరం డోర్నకల్ మర్చి 02**

నమస్తేతెలంగాణ దినపత్రిక ఫోటో జర్నలిస్ట్ రఘు ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. రెండు చేతులకు గాయాలు కావడంతో, సిమెంట్ పట్టీలు వేసారు. ప్రస్తుతం ఆయన ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మహబూబాద్‌లోని రఘు, ఇంటికి వెళ్ళి తనవంతు ఆర్థికసహాయంగా కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ రూ. 10వేల చెక్ ను అందజేసారు.జర్నలిస్టులకు ఇలాంటి సందర్భాల్లో దైర్యం ఉండేలా ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని సూచించారు. తమ సంస్థ తరుపున జర్నలిస్ట్‌లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే దిశగా తాము ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆపద సమయంలో జర్నలిస్ట్‌లకు ఆర్థిక చేయూతనందిస్తూ, మానసికంగా దైర్యం చెబుతున్న కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్‌కు టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఈ.. సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు, సీనియర్ జర్నలిస్ట్‌లు గాడిపల్లి యాదగిరి, గాడిపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్, కరుణాకర్, వెంకట్, తదితరులు ఉన్నారు.

# గాంధీజీ ఆశ్రమంలో సర్వమత ప్రార్థనలు

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం మార్చి 2**



మండలంలోని పల్లిపాడు పినాకిని గాంధీజీ సత్యాగ్రహ ఆశ్రమంలో ఆదివారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల మహాత్మా గాంధీ విగ్రహానికి నూలు వస్త్రము మరియు ఖాదిమాల సమర్పించారు అనంతరం ఆశ్రమ స్థానదాత పొణకా. కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రము మరియు నూలు మాల సమర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు ఆశ్రమ చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, స్కూల్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/13906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# అభివృద్ధికి పెద్దపీట



**కార్జిమేడు ఎస్టీ కాలనీలో**
**రూ. 5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం**
**గుర్రంకొండ ఉప సర్పంచ్ యాళ్ళ వినోద్ నాయుడు**

**స్వర్ణసాగరం ఓజిలి మార్చి 02:**
రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేస్తుందని గుర్రంకొండ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ యాళ్ల వినోద్ నాయుడు పేర్కొన్నారు. మండలంలోని గుర్రం కొండ పంచాయతీ ఎస్టీ కాలనీలో పల్లె పండగ కార్యక్రమం లో భాగంగా రూ.లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎస్టి కాలనీలో రహదారులు అధ్వానంగా ఉండడంతో స్థానిక నాయకులు వినోద్‌నాయుడు ఎమ్మెల్యే నేలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఎస్టీ కాలనీకు రూ. అయిదు లక్షల నిధులు మంజూరు చేశారు. ఇందులో మంజూరు అయిన వెంటనే కాలనీలో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి గిరిజనులకు ఇబ్బందులు లేకుండా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినోద్ కుమార్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాల్లో సిసి రోడ్లపై ప్రత్యేక దృష్టి సాధించింది అన్నారు. వర్షాకాలంలో అంతర్గత రహదారులు అధ్వాన్నంగా మారి ప్రజలు ప్రయాణించలేని పరిస్థితులు నెలకొని ఉండ డంతో వాటిని గమనించి సిమెంట్ రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. సుళ్ళూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధిలో ముందు కు దూసుకుని పోతున్నారని తెలిపారు. తమ ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణంకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నరువి హాస్పిటల్‌లో కుప్పం రోగికి అత్యంత అరుదైన చికిత్స

## మెడికల్ టీంను అభినందించిన డాక్టర్ జీవి సంపత్

**స్వర్ణసాగరం ఐరాల, మార్చ్ 2**
నరువి హాస్పిటల్లో కుప్పం రోగికి అత్యంత అరుదైన చికిత్స మెదడులో చెట్లు పోయిన రక్తకణాలతో కోమాలో ఉన్న వ్యక్తికి ఎనిమిది గంటల పాటు చికిత్స చేసి విజయవంతం చేశాం మెడికల్ టీం ను అభినందించిన డాక్టర్ జీవి సంపత్. ఆంధ్రప్రదేశ్ లోని కుప్పంకు చెందిన 55 సంవత్సరాల వ్యక్తికి వేలూరు నరువి ఆసుపత్రిలో అత్యంత అరుదైన సస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం భారత దేశంలోని మొదటిసారి. ఈ సర్జరీలో పాల్గొన్న మెడికల్ టీం ను నరువి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ జి వి సంపత్ అభినందనలు వ్యక్తం చేశారు. చికిత్స పూర్తి చేసుకున్న రోగి పూర్తిగా కోలుకోగా, తన దినచర్యను రొటీన్ గా కొనసాగిస్తున్నారు. ఈ సర్జరీ దాదాపు 8 గంటల పాటు చేపట్టారు. అత్యంత ప్రతిభావంతులైన డాక్టర్ బృందం అత్యంత, ప్రత్యేక నాయకత్వంలో నిర్వహించారు. దీనిపై నరువి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జీవీ సంపత్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కుప్పంకు చెందిన రోగి కొద్ది నెలల క్రితం వేలూరులోని నరువి ఆస్పత్రి చేరినట్లు తెలిపారు తలవాచి పోవడంతో పాటు స్పృహ కోల్పోయి ఉన్నట్లు తెలిపారు. అతనిని పరీక్షించిన న్యూరో సర్జన్, కార్డియో సర్జన్లు, అనస్తిపియ్యాల బృందం అతని పరిస్థితిపై చర్చించారన్నారు. తలలో మెదడు వద్ద నరాలు చిట్లి పొయ్యి ఉండడంతో శస్త్ర చికిత్స చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీనికిగాను న్యూరో సర్జన్ డాక్టర్ పాల్ హెన్రీ నాయకత్వంలో డాక్టర్ భూపేష్ పుగలేంది, డాక్టర్ శివకుమార్, కార్డియె, సజ్జన్ డాక్టర్ వినాయక్ శుక్ల, డాక్టర్ జార్జి, అనస్తిపియన్, డాక్టర్ శరవణన్, డాక్టర్ రాజశేఖర్ లతో టీం ఏర్పడింది. ఈ సర్జరీ సమయంలో మెదడుకు వెళ్లే రక్తాన్ని శరీరంలోని హార్ట్ లంగ్ మెషిన్లకు మళ్లించారు. బ్లడ్ క్లాట్ కాకుండా దానికి తగిన ప్రత్యేకమైన మందులను అందించినట్లు తెలిపారు. దీంతో శరీరం 18 డిగ్రీల ఉష్ణోగ్రతకు తగ్గింది. సాధారణంగా మనిషికి 36 డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం ఉంటుందని అన్నారు. శరీర ఉష్ణోగ్రత తగ్గడం వల్ల మెదడుకు రక్షణ కల్పించినట్లు చెప్పారు. మెదడుకు సర్జరీ పూర్తయిన తర్వాత శరీరం సాధారణ ఉష్ణోగ్రతకు చేరుకుందని అన్నారు. గుండె పని చేయడం తిరిగి ప్రారంభించిందని చెప్పారు. రక్తం తిరిగి శరీరంలోని అన్ని విభాగాలకు ప్రసరణ కొనసాగించబడిందన్నారు. కొద్దిరోజుల తర్వాత మురళి పూర్తిగా కోరుకున్నాడని సాధన జీవనంలోకి వచ్చిన తర్వాత డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు.



ఇలాంటి సర్జరీ భారత దేశంలోనే తొలిసారిగా నిర్వహించినట్లు డాక్టర్ సంపత్ తెలిపారు. మురళి విలేకరులతో మాట్లాడుతూ మెదడులో సమస్య ఉత్తన్నం కాగానే తాను స్పృహ కోల్పోయినట్లు తెలిపారు. తనను స్థానిక ఆసుపత్రికి తీసుకుని వెళ్లారని, అక్కడ తనకు చికిత్స చేయడానికి తగిన సౌకర్యాలు లేవని అన్నారు. దీంతో తాను నరువి ఆసుపత్రికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ డాక్టర్ల బృందం తనకు తగిన విధంగా చికిత్సను అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తను పూర్తిగా కోరుకున్నానని, తన పనులు తిరిగి చేసుకుంటున్నట్లు వివరించారు.

### స్వామివారి దర్శనమునకు

# క్యూ లైన్‌లో వేచి ఉన్న భక్తులు

**స్వర్ణసాగరం, కాణిపాకం, మార్చి 2**



ఆదివారం సెలవు దినం కావడంతో కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దర్శనార్థం వచ్చిన భక్తులతో నిండిపోయాయి. ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆదేశాల మేరకు చంటి బిడ్డ తల్లిదండ్రులకు, వయోవృద్ధులకు ప్రత్యేక లైన్లను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం భాగ్యం కల్పించారు, క్యూ లైన్‌లో ఉన్నటువంటి భక్తులకు నీటి సౌకర్యం ఆలయ అధికారులు దగ్గరుండి భక్తులకు అందజేశారు.

# హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



**దర్శి, స్వర్ణసాగరం, మార్చి 02:**
ఒంగోలులో శ్రీనివాస ఈఎన్‌టి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఆమెతో పాటు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు ఎపి. వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు స్వర్ణసాగరం, మార్చి 2:**
రాప్తాడు నియోజకవర్గం, కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామంలో, మార్చి 3, 4వ తేదీలలో అనగా రేపటి నుంచి రెండు రోజులపాటు జరగబోవు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి వారు, శ్రీ బంగారు లింగమయ్య స్వామి వారు, శ్రీ పోతలయ్య స్వామి వార్ల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం స్థానిక నాయకులతో కలసి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ బంగారు లింగమయ్య స్వామి, శ్రీ పోతలయ్య స్వామి వార్లను దర్శించుకున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ.

# పరీక్ష సమయంలో మానసిక ప్రశాంతత అవసరం



**పామూరు, స్వర్ణసాగరం, మార్చి 2:**
పామూరులోని స్థానిక శ్రీ చైతన్య స్కూల్ నందు పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షల లో మేలుకువలను మోటివేషన్‌ని బోధిస్తున్న స్థానిక పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గుత్తి రమణయ్య పరీక్ష సమయంలో విద్యార్థులకు మాన సిక ప్రశాంతత ఎంతో అవసరమనిచదివిన సబ్జెక్టును గుర్తు పెట్టుకోవడానికి మెడిటేషన్ చాలా ముఖ్యమని అందులో మెలుకువలను తెలుసుకోవాలని చెప్పారు. పరీక్ష సమయంలో విద్యార్థులు మితాహార భోజనం తీసుకోవాలని, పండ్లు మజ్జిగ మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జిలాని భాష, డీన్ కిషోర్, 10వ తరగతి ఇంచార్జ్ గుత్తి మహిత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### భక్తుల కోలాహలం మధ్య

# సిద్దేశ్వర స్వామి చిన్న రథోత్సవం



**అమరాపురం స్వర్ణసాగరం మార్చి 2**
మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం భక్తుల కోలాహలం మధ్య చిన్న రథోత్సవ వేడుకలు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారిని దేవాలయం నుండి ఊరేగింపుగా తీసుకుని వచ్చి తూగు మంచంలో ప్రతిష్టాపన చేసి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. పురా తన ఆచారాల ప్రకారం ఆలయ అర్చకులు రథంగా హెూమాన్ని చిన్న రథోత్సవానికి నిర్వహించి అనంతరం సిద్దేశ్వర స్వామిని మేళ తాళాల మధ్య ఊరేగింపుగా తీసుకుని వచ్చి రంగురంగుల పూలతో అలంకరించిన చిన్న రథోత్సవంలో ప్రతిష్టాపన చేశారు. అదేవిధంగా దేవదాయ శాఖ ఈవో బి.నరసింహారాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, సీనియర్ నాయకులు కుమారస్వామి, జయ కుమార్, రామచంద్రప్ప,,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాష్, ఓంకార్ స్వామి, తదితరులతోపాటు ఎస్సై ఇషాక్ బాషా, ఏఎస్ఐ రామాంజనేయులు తదితరులతోపాటు గ్రామ ప్రముఖులను సన్మానం చేశారు. ఈ సందర్భంగా భక్తులు శివనామస్మరణ చేస్తూ చిన్న రథోత్సవాన్ని పాదుగట్టదాకా లాగారు. భక్తులు అరటి పండ్లు బురుగులను రథానికి విసిరి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు ఇషాక్ భాషా ,రాజకుల్లయప్ప, వీరేష్ లు పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

### రహదారి ఏర్పాటుకు

# ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**పెద్దపరియ ఎస్సీ కాలనీవాసులు వేడుకోలు**
**సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేసి ఆదుకోండి**
**అధికారులకు విన్నపం**





**స్వర్ణసాగరం ఓజిలి మార్చి 02:**
అధ్వానంగా ఉన్న అంతర్గత రహదారికి సంబంధించి కాలనీలో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేయనీకుండా ఆటంకం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పెద్దపరియ ఎస్సీ కాలనీవాసులు అధికారులను విన్నవించుకుంటున్నారు. మండల పరిధి లోని పెద్దపరియ అరుంధతివాడలోని మాతమ్మ దేవస్థానం పక్కన ఉన్న రహదారికి సిమెంట్ రోడ్డు మంజూరు అయిందని, ఆ రహదారి నిర్మాణ పనులను చెయ్యనీయకుండా పరిసర ప్రాంతంలో ఉన్న ఓ వ్యక్తి ఆటంకం కలిగిస్తు న్నారని వాపోతున్నారు. ఈ సందర్భంగా అరుంధతివాడకు చెందిన ప్రజలు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా అరుంధతివాడలో మృతి చెందిన వారికి కర్మకాండలను నిర్వహిం చేందుకు ఈ రహదారి ద్వారా వెళ్లే వారిని ఈ రహదారిని ఒకరు ఆక్రమించుకొని ఆటంకం కలిగిస్తున్నారని పలుసార్లు అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మంజూరైన సిమెంట్ రహదారిని కూడా ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారని దీనిపై అధికారులు స్పందించి సిమెంట్ రహదారి ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని అధికారులను అరుంధతివాడ ప్రజలు వేడుకుంటున్నారు. కాలనీలో శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కూటమి పాలనలో పచ్చ తమ్ముళ్లకు మేలు

## వరిగొండలో మాజీ మంత్రి కాకాణి

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 2**



రాష్ట్రంలోగత వైకాపాపాలనలో ప్రజలకు మేలు జరుగగా ప్రస్తుతం కూటమిపాలనలో పచ్చ తమ్ముళ్లకు మేలుజరుగుతున్నట్లు మాజీ మంత్రిఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఓ వివాహ సందర్భంగా హాజరైనారు ఈ సందర్భంగా కొందరు బాధితులు దివ్యాంగుల పెన్షన్ తొలగింపు పై మాజీ మంత్రి దృష్టికి తెచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూకూటమి పాలన ప్రజలకు బాగా అర్థమైనట్లు తెలిపారు. అర్హులైన వారికి విచారణ పేరిట పెన్షన్లు తీసివేయడం సరికాదన్నారు. ఆడబిడ్డ నిధి రూ 1500 వాగ్దానం అమలు కాకపోవడం కూటమిపాలన వైఫల్యమన్నారు. మాజీ మంత్రితో పాటువరిగొండ స్థానిక వైకాపా నేతలు కార్యకర్తలు ఉన్నారు.

### జ్వాలాముఖి ఆలయంలో

# మాజీ మంత్రి ప్రత్యేక పూజలు



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చి 2**
మాజీ మంత్రివర్యులు డా, కాకాణిగోవర్ధనరెడ్డి ఆదివారం మండలంలోని వరిగొండ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. నూతనంగా ప్రతిష్టించిన నాగేంద్రుని దర్శించారు. ఆలయ అర్చకులు మాజీ మంత్రిని ఆశీర్వదించారు.

# "వరిగొండలో" 'వధూవరులను 'ఆశీర్వదించిన

## మాజీ మంత్రి కాకాణి



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం మార్చ్ 2**
మాజీ మంత్రి కాకాణిగోవర్ధనరెడ్డి వైకాపా నేతలకార్యకర్తల వివాహ వేడుకలకు హాజరు కావడం మొదటి నుంచి ఆయన నైజం నియోజకవర్గంలో వైకాపా నేతలు కార్యకర్తలు తప్పని సరిగా మాజీ మంత్రికి శుభలేఖలు పంపుతుంటారు. ఆయా వేడుకల తారీకులను జాగ్రత్తగా డైరీలో నోట్ చేసుకొని హాజరు కావడం ఆయన నిత్యకృత్యం. ఈకోవలో భాగంగా ఆదివారం వరి గొండ గ్రామంలోని ఈగ కార్తీక్ పొట్లూరి సింధూజాల వివాహ వేడుకలకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట స్థానిక వైకాపా నేతలు కార్యకర్తలు ఉన్నారు.

# విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించండి

**పరిటాల శ్రీరామ్‌కు ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామస్థుల విజ్ఞప్తి**

**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 2:**



ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మదనపల్లి నుండి ధర్మవరం వెళ్తూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడైపోయిన విద్యుత్ పోల్స్, విద్యుత్ లైన్లు మార్చాలని, లో వోల్టేజి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వీదులలో మరికొన్ని అదనపు విద్యుత్ పోల్సు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటి సమస్యను సైతం పరిష్కరించాలని, గాండ్లవారిపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లికి, వలిమిచెర్లోపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లి కి లింక్ రోడ్ సౌకర్యం కల్పించాలని వినతులు ఇచ్చారు. గ్రామస్తుల విజ్ఞప్తులను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు
# రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలి
### వైఎస్ఆర్సిపి అధికారం ప్రతినిధి ఆనంద రంగారెడ్డి



**మడకశిర స్వర్ణసాగరం మార్చి 2**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా పర్యటనలో ప్రతిపక్ష పార్టీ వారికి ఎలాంటి పనులు చేయవద్దని వ్యాఖ్యలు చేసిన విషయంలో గౌరవ భారత సుప్రీంకోర్టు మరియు రాష్ట్రపతి సుమోటోగా విచారణ చేపట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆనం ద రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగాన్ని అనుసరించి రాగద్వేషాలకతీతంగా అందరికీ న్యాయం చేస్తామని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి ఆ విషయాన్ని విస్మరించి బహిరంగంగా ఇతర పార్టీల ఓటర్లకు, సానుభూతిపరులకు ఎలాంటి లబ్ధి చేకూర్చ వద్దని ప్రకటించడం తీవ్ర మైన రాజ్యాంగ ఉల్లంఘన అని ఈ విషయంలో సుప్రీం కోర్టు మరియు రాష్ట్రపతి సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన కోరారు. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు వారికి నచ్చిన పార్టీకి ఓట్లు వేసి స్వేచ్ఛ, పనిచేసే అవకాశం కల్పించిందని మరియు వారి అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కులకు ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు వ్యవహరించడం ఆ హోదాకు తగదన్నారు. ఇప్పటికే అర్హులైన చాలామంది వైఎస్ఆర్సిపి చెందిన వివిధ పథకాల లబ్ధిదారులకు వారికి అందవలసిన పథకాలకు అందకుండ అడ్డుకుంటూ అన్యాయం చేస్తున్నారని ఈ వ్యాఖ్యలు అర్హులకు మరింత అన్యాయం జరిగే విధంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు ఉపసంహరించుకోని అర్హులకు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్
### డిఎస్పీ హేమంత్ కుమార్



**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 2:**
ధర్మవరం, ఆదివారం డిఎస్పీ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మవరం2 టూ టౌన్ పోలీస్ స్టేషన్ యందు రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీట్స్ కలిగి ఉన్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించి జనజీవనానికి ఆటంకం కలిగించిన, ఎవరైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడిన, అసాంఘిక కార్యక్రమాలుకు ప్రేరేపించిన వాటియందు పాల్గొనిన వారిపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకొనబడును, అదేవిధంగా ఎవరినైనా భయ భ్రాంతులకు గురి చేసిన హెచ్చరించడం అయినది. వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకొన బడను హెచ్చరించారు.

# చేనేతకు రాష్ట్ర బడ్జెట్లో తీవ్రమైన అన్యాయం
### ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ



**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 2:**
చేనేత పరిశ్రమపై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తున్నారు. దాదాపుగా లక్ష మగ్గాలు పైగా కలిగి ఉండి ఐదు లక్షల పైగా కుటుంబాలు పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం తర్వాత అతి ఎక్కువ మందికి ఉపాధి చూపించే పరిశ్రమగా ఉన్నది. బడా పెట్టుబడిదారులకు పరిశ్రమ పెట్టుకుని 1000 నుండి 10,000 వరకు ఉపాధి కల్పిస్తారనే పేరుతో వారికి వేల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నరు లక్షల మందికి ఉపాధి చూపిస్తున్న చేనేత పరిశ్రమకు కేవలం బడ్జెట్లో 115.70 కోట్లు కేటాయించడం దారుణం. ఇది చేనేత కార్మికులపై చిన్న చూపు చూస్తున్నారు. ఇది చాలా దారుణం. అది కాక ఇందులో త్రిఫ్ట్ ఫండ్కి 5 కోట్లు మాత్రమే చేనేత సహకార సంఘ సభ్యులకు మాత్రమే ఉపయోగపడుతుంది. ఎన్ సిడిసికి 5 కోట్లు యూనిటీ మాల్ 66 కోట్లు కేటాయించడం చేనేత కార్మికుల దగ్గరకు వెళ్లదు. ఇందులో కేవలం ఐదు కోట్లు మాత్రమే చేనేత కార్మికులకు లబ్ది కలుగుతుంది. మిగిలిన 110 కోట్లు అలంకారప్రాయంగా ఉంది నేతన్న నేస్తం 24.000 ఊసే లేదు గత ఎనిమిది సంవత్స రాలుగా సహకార సంఘాలకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు యారన్ సబ్సిడీ, పావలా వడ్డీ, రిబేటు, త్రిఫ్ట్ ఫండ్, మరియు మార్కెట్ ఇన్సెంటు బకాయి చెల్లించే ఊసే బడ్జెట్లో కనిపించలేదు. భారతదేశ స్వాతంత్రం పొందిన తర్వాత చేనేతలకు ఇంత దారుణమైన బడ్జెట్ కనీ విని ఎరుగము. వాగ్దానాలు చేయడంలో ఆరితేరిన చంద్రబాబు నాయుడు నేతన్న నేస్తం కంటే మెరుగైన పథకాలను అందిస్తామని చెప్పి బడ్జెట్లో ఆ ఊసే లేదు. చేనేత వస్త్రాలపై జీఎస్టి, రియంబర్స్మెంట్ అమలు చేస్తున్నామని నమ్మబలికి బడ్జెట్లో ఆ ఊసే లేదు. ఇంత దారుణమైన మోసం చేనేత కార్మికులు ఎన్నడూ ఊహించలేదు. నేతన్నల ఆగ్రహం కట్టలు తెంచుకోకముందే బడ్జెట్ను సవరించి తమ తప్పును సరిదిద్దుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వం మార్పు రాకపోతే పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ ఒక ప్రకటనలో కోరారు. బడ్జెట్పై చర్చించేందుకు కర్నూలు జిల్లాలో చేనేత కార్మిక సంఘం విస్తృత స్థాయి సమావేశం మార్చి 9వ తేదీకు కార్యక్రమం రూపొందించుకు నేందుకు సమావేశం అవుతున్నట్లు ఆయన తెలియజేశారు.

ట్రాఫిక్ నిబంధనలు అందరూ పాటించాలి

# నూతన ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన



**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 02:**
ధర్మవరం డి.ఎస్. పి.హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో వన్టౌన్ సి.ఐ. నాగేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు నూతన ట్రాఫిక్ నిబంధనల పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ నూతన ట్రాఫిక్ నిబంధనలు ప్రజలు తప్పని సరిగా పాటించాలనీ ప్రజలు పోలీసులకు సహకరించి సక్రమమైన ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ వారికి సహకరిస్తూ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని ఆటో డ్రైవర్లకు, వాహనచోదకులు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని లేని పక్షంలో జరిమానా విధించడం జరుగుతుందని. ధర్మవరంలోని ప్రధాన కూడళ్లలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ధర్మవరం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ వెంకట రాముడు ఇతర సిబ్బంది.

# త్రాగునీటి సమస్యకు చెక్



### జలజీవన్ మిషన్ కింద ప్రత్యేక నిధులు
### తాగునీటికి రూ.36.55 కోట్లు మంజూరు
### సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు
### ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేస్తాం
### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**పర్చూరు స్వర్ణసాగరం, మార్చి 02:**
పర్చూరు నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. జల జీవన్ మిషన్ పథకం కింద పర్చూరు నియోజకవర్గంలోని 81 పనులకు గాను 36.55 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయా గ్రామాలలో రక్షిత తాగునీటి సరఫరా, ఆర్వో ప్లాంట్ల నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైప్ లైన్ నిర్మాణం, ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు తదితర పనులకు ఈ నిధులతో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. సిఎం చంద్రబాబు సహకారంతో కోట్లాది రూపాయల నిధులు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శద్ధతో గ్రామాలలో దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. చిన్నగంజాం మండలానికి 27 వర్కులు 8.19 కోట్లు, మార్టూరు మండలానికి నాలుగు వర్కులు 2.30 కోట్లు, ఇంకొల్లు మండలానికి 15 వర్కులకు 4.21 కోట్లు, కారంచేడు మండలానికి 16 వర్కులకు గాను 9.68 కోట్లు, పర్చూరు మండలానికి 13 వర్కులకు గాను 7. 34 కోట్లు, యద్దనపూడి మండలానికి 6 వర్కులకు గాను 4.84 కోట్లు మంజూర అయినట్లు ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో త్రాగునీటి ప్రాజెక్టులు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఫిల్టర్ బెడ్ల మరమ్మతులకు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రూ.14 లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచినా పేదలకు మంచి నీళ్లిచ్చే ప్రాజెక్టులకు మ్యాచింగ్ గ్రాంట్లు కూడా విడుదల చేయలేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో జలజీవన్ మిషన్ జీవం లేకుండా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ లక్ష్యాలు అధిగమించి ప్రజలకు సురక్షిత నీరు అందించనున్నట్లు తెలిపారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని గ్రామాలలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు.

## డిజిపేటలో రామాలయ
# నూతన నిర్మాణమునకు శంకుస్థాపన
### ఘనంగా భూమి పూజ

**చంద్రశేఖరపురం స్వర్ణసాగరం మార్చి 2**
చంద్రశేఖరపురం మండలం దర్శి గుంట పేట గ్రామంలో సీతారామచంద్రస్వామి దేవాలయము నూతన నిర్మాణమునకు గ్రామస్తులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పి రామమూర్తి శర్మ మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భూమి పూజను ఘనముగా నిర్వహించారు. అనంతరం దాతలు గుమ్మా శ్రీనివాసులు లక్ష్మీదేవి సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీ పేట మాజీ ఎంపీటీసీ గోదాసు జయ రాములు వాడా లక్ష్మిరెడ్డి మితికేల ఆదినారాయణ రేగలగడ్డ పెద్ద నరసింహులు బత్తుల మాలకొండయ్య మాజీ సర్పంచ్ గోదాసు బాలసుబ్బమ్మ రేగలగడ్డ చిన్న నరసింహులు చెవుల శ్రీనివాసులు చెవుల తిరుపతయ్య



కోయిలంపాటి రామరత్నం ఆచారి మితికేల వెంకట కొండయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవముగా శ్రీనారాయణస్వామి పల్లకి సేవ





**చంద్రశేఖరపురం, స్వర్ణ సాగరం, మార్చి 2:**
చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో వైభవంగా శ్రీనారాయణస్వామి ఆలయంలో పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు తొలుత ఆలయంలో మూలవిరాట్కు ప్రత్యేక అభిషేకాలతో పూజలు నిర్వహించారు అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణతో పల్లకిలో కొలువు దీర్చి మేళ తాళాల మధ్య ఆలయం చుట్టూ ఊరోగింపుతో ప్రదక్షిణలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లమడుగుల ఉప సర్పంచ్ ముడియాల నారాయణరెడ్డి ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో
# ప్రథమ కౌన్సిల్ మహాసభ

**ధర్మవరం స్వర్ణసాగరం, మార్చి 2:**



ధర్మవరం పట్టణం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రథమ కౌన్సిల్ మహాసభ జరిగింది. ఈ సమావేశం జిల్లా ఆధ్యక్షులు కె.భాష్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.ఆర్. సూర్యనారాయణ, ఎం రమేష్ కుమార్ విచ్చేశారు. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చరవాణి ద్వార తన సందేశాన్ని ఉద్యోగులకు వినిపిస్తూ ఉద్యోగుల పక్షాణ మా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుల వారుకొన్ని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా తక్షణం మంత్రి స్పందించి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ పిఆర్సిపై ప్రభుత్వం తక్షణం జ్యుడీషియల్ పే కమిషన్ ఏర్పాటు చేయాలి. ఇప్పటికే ఆలస్యం అయిన దృష్ట్యా ఐ ఆర్ ని ప్రకటించాలి. సరెండర్ లీవ్ లను, జిపిఎఫ్ లోన్ల ఆర్థిక ప్రయోజనాలను తక్షణం చెల్లించాలి. డిఎ లు ఇప్పటికే మూడు పెండింగ్ ఉన్న దరిమిలా ఉద్యోగియొక్క మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఒక డిఎని తక్షణం విడుదల చేయాలి. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో ఉన్న ఎఫ్ ఆర్ సి సమస్యను పదోన్నతుల సమస్యను పరిష్కరించాలి. మూడు దశాబ్దాలుగా ఉన్న ఉపాధ్యాయుల ఏకీకృత సమస్యను తక్షణం పరిష్కార మార్గం చూపాలి. పదవీ విరమణ వయస్సును మినిమమ్ టైం స్కేల్ ఉద్యోగులకు వర్తింపచేయాలి. సిపీయస్ సమస్యను చరమగీతం పాడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాన కార్యదర్శి పాలేల రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల పక్షాణ నిలబడే ఏకైక సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ బాజి, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, ఆర్టిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కేదారనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మెరుగైన భవిష్యత్తు
### మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

**ఒంగోలు, స్వర్ణసాగరం, మార్చి 02:**





పేదరికాన్ని ఎదిరించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ ఉన్నత స్థితిలో నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చేలా పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులతో ఆదివారం తూర్పునాయుడుపాలెంలోని తన స్వగృహం నుంచి మంత్రి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మానాయక్ మాట్లాడుతూ ఆయా హాస్టళ్లలోని విద్యార్థుల వివరాలను, పరీక్షలకు వారిని సన్నద్ధం చేస్తున్న తీరును వివరించారు. జిల్లాలోని 61 ప్రీమెట్రిక్, 20 పోస్టు మెట్రిక్ హాస్టళ్ళలో 7274 మంది విద్యార్థులు ఉంటున్నట్లు తెలిపారు. వీరిలో 911 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారని, 505 మంది ఇంటర్ మొదటి సంవత్సరం, 411 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా విద్యార్థులతో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఈ విధంగా ముఖాముఖి నిర్వహించడంపై మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యతోనే మెరుగైన భవిష్యత్తు సాధ్యమని అన్నారు. అందుకే విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హాస్టళ్ళ మరమ్మ తులకు రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లను మంజూరు చేసిందని, ప్రకాశం జిల్లాకు 13 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అంబేద్కర్ విగ్రహాన్ని పెడతామన్నారు. వీటితో పాటు ఒంగోలులోని సంతపేటలో 6.50 కోట్లతో బాలికల హాస్టల్, సంతనూతలపాడులో 2 కోట్లతో బాలుర హాస్టల్, చీమకుర్తిలో 2 కోట్లతో బాలికల హాస్టల్, ఒంగోలులోని సక్కుబాయమ్మ ప్రభుత్వ కాలేజీలో 5.50 కోట్లతో బాలికల హాస్టల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. సక్కుబాయమ్మ కాలేజీ విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అప్పటి వరకు పరివర్తన భవనములో వారికి ఆశ్రయం కల్పించడానికి 60 లక్షల రూపాయలతో మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించి ఉత్తమ విద్య, నాణ్యమైన భోజనము పెట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను ఉపయోగించుకొని ఉత్తమ మార్కులతో అందరూ ఉత్తీర్ణులు కావాలని మంత్రి సూచించారు. అందుకే విద్యార్థులలో ధైర్యం నింపేలా నేరుగా తానే మాట్లాడుతున్నట్లు చెప్పారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులు ప్రతిభ చాటాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆశయం అని మంత్రి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన ఆల్ – ఇన్ – వన్ గైడ్లు ఇచ్చామని, పదవ తరగతి తో పాటు ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం అవసరమైన చోట ట్యూటర్లను కూడా పెట్టామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బి.పి.టి. బియ్యంతో భోజనం పెడతామని, అన్ని హాస్టళ్లలో మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్స్ పెడతామని, సకాలంలో ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, టవల్స్ ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. హాస్టళ్లలో ఉంటున్న పేద విద్యార్థులకు ప్రభుత్వమే గార్డియన్ అని మంత్రి చెప్పారు. వారి రక్షణకు, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. హాస్టళ్లలో ఈ విధమైన చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల మిస్సింగ్ కేసులను త్వరగా ఛేదించామన్నారు. వెల్ఫేర్ ఆఫీసర్లు , వార్డెన్లు కూడా ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మంత్రి ఆదేశించారు. లోగ్రేడులో ఉన్న విద్యార్థులు కూడా మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించేలా చూడాలని, పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సమయం ఉన్నందున ప్రతి నిమిషాన్నీ సద్వినియోగం చేసుకుని ఆత్మవిశ్వాసంతో సన్నద్ధమయ్యేలా చేయాలని సూచించారు. స్టడీ అవర్స్ పై మరింత దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతిభ గల విద్యార్థులతో గురుకుల కాలేజీలలో అడ్మిషన్లకు దరఖాస్తు చేయించాలని అధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. సింగరాయకొండ గురుకుల కాలేజీలో డిగ్రీ కోర్సులు కూడా ప్రవేశపెడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. కేవలం చదువే కాకుండా విద్యార్థులకు అవసరమైన వినోదం కోసం రిక్రియేషన్ సౌలభ్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలోని వివిధ హాస్టళ్లలో జరుగుతున్న మరమ్మతు పనులను కూడా ఈ ఆన్లైన్లోనే మంత్రి వీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఏ.పీ.ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాస్కర్ బాబుకు ఈ పనులకు సంబంధించి మంత్రి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ జూమ్ మీటింగులో జిల్లాలోని అందరు ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ.లు తమ పరిధిలోని హాస్టళ్ళ నుంచి పాల్గొన్నారు.

# బిజినెస్

# మార్చిలో స్టాక్ మార్కెట్ సెలవులు

## జీఎస్టీ వసూళ్లు 1.84 లక్షల కోట్లు

### గతంతో పోల్చితే ఫిబ్రవరిలో 9.1 శాతం వృద్ధి




**న్యూఢిల్లీ :** జీఎస్టీ వసూళ్లు మరోసారి భారీ స్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో రూ.1.84 లక్షల కోట్ల స్థూల జీఎస్టీ వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కిందటేడాది ఇదే నెలలో వసూలైన రూ.1.68 లక్షల కోట్లతో పోలిస్తే 9.1 శాతం చొప్పున పెరిగాయని తెలిపింది. దేశీయ వినిమయం పుంజుకోవడం, ఆర్థిక రంగం తిరిగి వృద్ధి బాట పట్టడం వల్లనే జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో నమోదవుతునాయని వెల్లడించింది. గత నెలలో వసూలైన రూ.1.84 లక్షల కోట్లలో సెంట్రల్ జీఎస్టీ కింద రూ.35,204 కోట్లు, స్టేట్ జీఎస్టీ కింద రూ.43,704 కోట్లు, ఐజీఎస్టీ కింద రూ.90,870 కోట్లు, పరిహారం సెస్ రూపంలో రూ.13,868 కోట్లు వచ్చాయని పేర్కొంది. జీఎస్టీ వసూళ్లలో దేశీయంగా వచ్చిన ఆదాయం ఏడాది ప్రాతిపదికన 10.2 శాతం ఎగబాకి రూ.1.42 లక్షల కోట్లకు చేరుకోగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే పన్ను ద్వారా రూ.41,702 కోట్లు సమకూరాయి. అలాగే రూ.20,889 కోట్ల పన్నును రిఫండ్ రూపంలో చెల్లించింది. ప్రస్తుత సంవత్సరం తొలి నెల జనవరిలో రూ.1.96 లక్షల కోట్ల జీఎస్టీ వసూలయ్యాయి. దీనిపై ఈవై ట్యాక్స్ పార్టనర్ సౌరభ్ అగర్వాల్ మాట్లాడుతూ..దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందడానికి ఈ జీఎస్టీ వసూళ్లే నిదర్శణమని, అంతర్జాతీయ దేశాలు అనిశ్చిత పరిస్థితిలో ఉన్నప్పటికీ పన్ను వసూళ్లు ఇంచుమించు రెండంకెల వృద్ధిని నమోదు చేసుకోవడం విశేషమన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో జీఎస్టీ వసూళ్లు 10 శాతం నుంచి 20 శాతం వరకు అధికమవగా, అలాగే తెలంగాణతోపాటు గుజరాత్, అసోం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో 1 శాతం నుంచి 4 శాతం వరకు పెరిగాయి.

## అల్ట్రాటెక్‌లో కేశోరాం విలీనం




ఆదిత్యా బిర్లా గ్రూపునకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌లో బీకే బిర్లా గ్రూపునకు చెందిన కేశోరాం సిమెంట్ విలీనమయ్యాయి. ఇందుకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలోని పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వద్ద ఉన్న యూనిట్‌లో ఇందుకు సంబంధించి అధికారిక కార్యక్రమం నిర్వహించారు. సుమారు 50 ఏండ్ల క్రితం ఉత్తర తెలంగాణలోని బసంత్‌నగర్‌లో బీకే బిర్లా సిమెంట్ ప్లాంట్‌ను నెలకొల్పారు. ఆతర్వాతి క్రమంలో ఇక్కడే కేశోరాం సిమెంట్‌ను ఉత్పత్తి చేశారు. ప్రస్తుతం ఈ కేశోరాం సిమెంట్‌ను ఆదిత్యా బిర్లా గ్రూపు కొనుగోలు చేయడంతో ఇకనుంచి ఈ ప్లాంట్‌లో అల్ట్రాటెక్ సిమెంట్‌ను ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి శనివారం ఈ యూనిట్‌లో కార్మికులు, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు, ఉద్యోగులతో సమావేశం ఏర్పాటుచేసి, అధికారికంగా అల్ట్రాటెక్ లోగోను ఆవిష్కరించారు.

ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం మార్చిలో ముగియనుంది. దీంతో ఇన్వెస్టర్లు ఈ నెలలో ట్రేడింగ్‌కు సిద్ధమవుతున్నారు. అయితే ట్రేడింగ్‌ను బాగా ప్లాన్ చేయడానికి మార్చి నెలలో స్టాక్ మార్కెట్ ఏయే రోజుల్లో పనిచేస్తుంది.. ఎప్పుడు మూసివేత ఉంటుంది అన్నది తెలుసుకోవడం మంచిది. ఈ హాలిడే క్యాలెండర్ ను స్టాక్ ఎక్స్ఛేంజీలు జారీ చేస్తాయి. తమ అధికారిక వెబ్ సైట్‌లలో ఇవి అందుబాటులో ఉంటాయి. బీఎస్ఈ ప్రతి సంవత్సరం పూర్తి ట్రేడింగ్ హాలిడేస్ జాబితాను ప్రచురిస్తుంది. సాధారణంగా ఈ జాబితాలో పండుగలు, జాతీయ సెలవులు, వారాంతపు సెలవులు ఉంటాయి. బడ్జెట్ సమర్పణ వంటి ప్రత్యేక సందర్భాలు మినహా అన్ని వారాంతాల్లో స్టాక్ మార్కెట్లు ట్రేడింగ్‌కు అందుబాటులో ఉండవు. అందువల్ల మార్కెట్ షెడ్యూల్‌ను తెలుసుకుని తదనుగుణంగా ట్రేడింగ్‌ను ప్లాన్ చేయడానికి ఇన్వెస్టర్లు సెలవుల జాబితాపై ఆధారపడాలి. మార్చిలో స్టాక్ మార్కెట్ కు 12 రోజులు సెలవులు ఉంటాయి. ఇన్వెస్టర్లు ఈ రోజుల్లో మార్కెట్లో ఎలాంటి ట్రేడింగ్ లు చేయలేరు. వారాంతపు సెలవులతో పాటు ఈ నెలలో హెూలీ, రంజాన్ పండుగకు కూడా మార్కెట్లు మూతపడతాయి. అందువల్ల మార్చిలో చివరి ట్రేడింగ్ రోజు 28వ తేదీ. ఎందుకంటే 29, 30 తేదీలు వారాంతపు సెలవులు. ఆ రోజుల్లో మార్కెట్లు పనిచేయవు.

**మార్చిలో స్టాక్ మార్కెట్ సెలవులు ఇవే**




‘ మార్చి 1 శనివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 2 ఆదివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 8 శనివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 9 ఆదివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 14 శుక్రవారం హెూలీ
‘ మార్చి 15 శనివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 16 ఆదివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 22 శనివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 23 ఆదివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 29 శనివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 30 ఆదివారం వీకెండ్ హాలిడే
‘ మార్చి 31 సోమవారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్)

# ఇకపై పాస్‌పోర్ట్ కావాలంటే..

పాస్‌పోర్టుల జారీకి సంబంధించిన నిబంధనలలో భారత ప్రభుత్వం తాజాగా మార్పులు చేసింది. పాస్‌పోర్టుల జారీ కోసం సమర్పించే పుట్టినరోజు తేదీ రుజువుకు సంబంధించిన నిబంధనలకు సవరణలు ప్రకటిస్తూ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. పాస్‌పోర్ట్ (సవరణ) నిబంధనలు, 2025 లో భాగమైన ఈ మార్పులు పాస్‌పోర్ట్ దరఖాస్తు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, అవసరమైన డాక్యుమెంటేషన్‌లో ఏకరూపతను నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

నిబంధనల్లో కీలక మార్పులు

2023 అక్టోబర్ 1 లేదా ఆ తర్వాత జన్మించిన పిల్లలకు జనన మరణాల రిజిస్ట్రార్, మునిసిపల్ కార్పొరేషన్ లేదా జనన, మరణాల నమోదు చట్టం, 1969 ప్రకారం అధికారం ఉన్న ఏదైనా ఇతర అథారిటీ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం మాత్రమే పుట్టిన తేదీకి చెల్లుబాటు అయ్యే రుజువు అని కొత్త నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. ఈ మార్పు శిశువులకు జనన ధృవీకరణ పత్రాన్ని పొందాల్సిన ప్రాముఖ్యతను తెలియజేస్తోంది. అలాగే పుట్టిన తేదీని అధికారిక రికార్డులలో ఖచ్చితంగా నమోదు చేసేలా చేస్తుంది.

2023 అక్టోబర్ 1 కంటే ముందు జన్మించిన వారికి పుట్టిన తేదీకి సంబంధించి అనుమతించదగిన రుజువులు మరింత సరళంగా ఉంటాయి. ఈ కింది డాక్యుమెంట్లను డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్‌గా ఆమోదిస్తారు.



జనన మరణాల రిజిస్ట్రార్, మునిసిపల్ కార్పొరేషన్ లేదా జనన మరణాల నమోదు చట్టం, 1969 ప్రకారం అధికారం ఉన్న మరేదైనా అథారిటీ జారీ చేసిన జనన ధృవీకరణ పత్రం.

దరఖాస్తుదారు పుట్టిన తేదీని కలిగి ఉన్న గుర్తింపు పొందిన పాఠశాల లేదా గుర్తింపు పొందిన విద్యా బోర్డు జారీ చేసిన బదిలీ లేదా స్కూల్ లీవింగ్ లేదా మెట్రిక్యులేషన్ సర్టిఫికెట్.

దరఖాస్తుదారు పుట్టిన తేదీతో ఆదాయపు పన్ను శాఖ జారీ చేసే శాశ్వత ఖాతా సంఖ్య (పాన్) కార్డు.

దరఖాస్తుదారు పుట్టిన తేదీ ఉండే సర్వీస్ రికార్డ్ ఎక్స్‌ట్రాక్ట్ లేదా వేతన పెన్షన్ ఆర్డర్ కాపీలు (ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తాయి). వీటికి సంబంధిత మంత్రిత్వ శాఖ లేదా దరఖాస్తుదారు అడ్మినిస్ట్రేషన్ ఇన్చార్జి అధికారి ధ్రువీకరణ ఉండాలి.

దరఖాస్తుదారు పుట్టిన తేదీతో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ జారీ చేసిన డ్రైవింగ్ లైసెన్స్.

దరఖాస్తుదారు పుట్టిన తేదీతో కూడిన ఎన్నికల సంఘం జారీ చేసిన ఎలక్షన్ ఫోటో ఐడీ కార్డు.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లేదా ప్రభుత్వ కంపెనీలు జారీ చేసే పాలసీ బాండ్. ఇందులో బీమా పాలసీ హెూల్డర్ పుట్టిన తేదీ ఉంటుంది.

దరఖాస్తుదారులపై ప్రభావం

కొత్త నిబంధనలు ప్రధానంగా 2023 అక్టోబర్ 1 లేదా తరువాత జన్మించిన పిల్లల తల్లిదండ్రులను ప్రభావితం చేస్తాయి. వారు పాస్‌పోర్ట్ దరఖాస్తులకు పుట్టిన తేదీ ఏకైక రుజువుగా జనన ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది. ఈ మార్పు డాక్యుమెంటేషన్ ప్రక్రియను ప్రామాణీకరించడం, పుట్టిన తేదీ రికార్డులలో వ్యత్యాసాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే 2023 అక్టోబర్ 1 కంటే ముందు జన్మించినవారిపై మాత్రం ఎటువంటి ప్రభావం ఉండదు. పాస్‌పోర్ట్ కోసం వారు ఎప్పటిలాగే వివిధ రకాల డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్‌లను సమర్పించవచ్చు.

# స్పోర్ట్స్

# న్యూజిలాండ్‌పై విజయం.. ఆసీస్‌తో భారత్ సెమీస్ మ్యాచ్




దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీలో లీగ్ దశను టీమ్‌ఇండియా ఓటమి లేకుండా ముగించింది. ఇప్పటికే సెమీస్ చేరిన భారత జట్టు.. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో గ్రూప్ -ఎలో అగ్రస్థానంలో నిలిచిన టీమ్‌ఇండియా.. మంగళవారం (మార్చి 4) జరిగే తొలి సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో భారత స్పిన్నర్ల ధాటికి న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే కుప్పకూలింది. కేన్ విలియమ్సన్ (81బీ 120 బంతుల్లో 7 ఫోర్లు) ఒక్కడే పోరాడాడు. మిచెల్ శాంట్నర్ (28), విల్ యంగ్ (22), డారిల్ మిచెల్ (17), టామ్ లేథమ్ (14), గ్లెన్ ఫిలిప్స్ (12) పరుగులు చేశారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన రెండో వన్డేలోనే ఐదు వికెట్ల ప్రదర్శనతో (5/42) అదరగొట్టాడు. కుల్‌దీప్ యాదవ్ 2, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా ఒక్కో వికెట్ పడగొట్టారు. భారత బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్ (79బీ 98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలు) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అక్షర్ పటేల్ (42బీ 61 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. చివర్లో హార్దిక్ పాండ్య (45బీ 45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలు) దూకుడుగా ఆడాడు. కేఎల్ రాహుల్ (23), రవీంద్ర జడేజా (16) పరుగులు చేశారు. రోహిత్ శర్మ (15), శుభ్‌మన్ గిల్ (2), విరాట్ కోహ్లీ (11) నిరాశపర్చడంతో భారత్ 30 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో శ్రేయస్, అక్షర్ పటేల్ టీమ్‌ఇండియాను ఆదుకున్నారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. చివర్లో హార్దిక్ మెరుపులు మెరిపించడంతో భారత్ పోరాడే స్కోరు సాధించింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5, జేమీసన్, విలియం ఓరూర్క్, శాంట్నర్, రచిన్ రవీంద్ర ఒక్కో వికెట్ తీశారు.

## ఎవరికీ సాధ్యం కాని ఘనతను సొంతం? చేసుకున్న న్యూజిలాండ్ బౌలర్




ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా భారత్, న్యూజిలాండ్ జట్లు ఇవాళ (మార్చి 2) తలపడుతున్నాయి. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ చెలరేగిపోయాడు. ఐదు వికెట్ల ప్రదర్శనతో సత్తా చాటాడు. తద్వారా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌పై ఐదు వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. అలాగే ఈ మెగా టోర్నీలో భారత్‌పై అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు (8-0-42-5) నమోదు చేసిన కివీస్ బౌలర్‌గానూ రికార్డుల్లోకెక్కాడు. ఈ మ్యాచ్‌లో హెన్రీ కీలకమైన శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్యా వికెట్లతో పాటు రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ వికెట్లు తీశాడు. స్కోర్ 15 పరుగుల వద్ద ఉండగానే గిల్‌ను ఔట్ చేసిన హెన్రీ భారత్‌ను తొలి దెబ్బ తీశాడు. అనంతరం గత మ్యాచ్ సెంచరీ హీరో విరాట్‌ను ఔట్ చేసి టీమిండియా కష్టాలను మరింత అధికం చేశాడు. ఇన్నింగ్స్ చివర్లో ధాటిగా ఆడుతున్న హార్దిక్‌ను ఔట్ చేసి భారత్ భారీ స్కోర్ చేయకుండా కళ్లెం వేశాడు. ఒక్కో పరుగు కీలకమైన తరుణంలో స్ట్రయిక్ రొటేట్ చేస్తున్న రవీంద్ర జడేజాను ఔట్ చేశాడు. చివరిగా షమీని ఔట్ చేసి కెరీర్‌లో మూడో ఐదు వికెట్ల ఘనతను నమోదు చేశాడు. మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. మ్యాట్ హెన్రీ చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత ఇన్నింగ్స్‌లో శ్రేయస్ అయ్యర్ (79), అక్షర్ పటేల్ (42), హార్దిక్ పాండ్యా (45) మాత్రమే రాణించారు. భారత టాప్-3 బ్యాటర్లు విఫలమయ్యారు. రోహిత్ శర్మ 15, శుభ్‌మన్ గిల్ 2, విరాట్ కోహ్లి 11 పరుగులు చేశారు. మధ్యలో కేఎల్ రాహుల్ (23) కాసేపు నిలకడగా ఆడాడు. ఆఖర్లో రవీంద్ర జడేజా 16, షమీ 5 పరుగులకు ఔటయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జేమీసన్, విలియమ్ రూర్కీ, మిచెల్ సాంట్నర్, రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు.

## సెమీస్‌లో టీమిండియా ప్రత్యర్థి ఆస్ట్రేలియా.. నాటి పరాభవానికి ప్రతీకారం తీర్చుకుంటుందా..?



ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సెమీఫైనల్లో ఏయే జట్లు తలపడబోతున్నాయో తేలిపోయింది. మార్చి 2 జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై విజయంతో భారత్ గ్రూప్-ఏ టాపర్‌గా నిలిచింది. తద్వారా సెమీస్‌లో గ్రూప్-బిలో సెకెండ్ ప్లేస్‌లో నిలిచిన ఆస్ట్రేలియాతో అమీతుమీకి సిద్ధమైంది. భారత్, ఆస్ట్రేలియా వన్డే ఫార్మాట్‌లో చివరిసారిగా 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో తలపడ్డాయి. నాటి మ్యాచ్‌లో ఆసీస్ భారత్‌ను ఓడించి జగజ్జేతగా నిలిచింది. దాదాపుగా ఏడాదిన్నర తర్వాత భారత్‌కు ఆసీస్‌పై ప్రతీకారం తీర్చుకునే అవకాశం వచ్చింది. ఈ అవకాశాన్ని టీమిండియా సద్వినియోగం చేసుకుంటుందో లేదో వేచి చూడాలి. భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి సెమీఫైనల్ మార్చి 4న దుబాయ్ వేదికగా జరుగనుంది. నేటి మ్యాచ్‌లో ఫలితంతో రెండో సెమీస్‌లో ఎవరెవరు తలపడబోతున్నారో కూడా తేలిపోయింది. భారత్ చేతిలో ఓటమితో న్యూజిలాండ్ గ్రూప్-ఏలో రెండో స్థానంలో నిలిచింది. తద్వారా గ్రూప్-బి టాపర్ అయిన సౌతాఫ్రికాను రెండో సెమీస్‌లో ఢీకొంటుంది. ఈ మ్యాచ్ లాహెూర్ వేదికగా మార్చి 5న జరుగుతుంది. అనంతరం రెండు సెమీఫైనల్స్‌లో విజేతలు మార్చి 9న జరిగే ఫైనల్లో అమీతుమీ తేల్చుకుంటాయి. తొలి సెమీస్‌లో ఆసీస్‌ను ఓడించి టీమిండియా ఫైనల్‌కు చేరితే దుబాయ్ వేదికగా అంతిమ సమరం జరుగుతుంది. ఒకవేళ సెమీస్‌లో టీమిండియా ఆసీస్ చేతిలో ఓడితే లాహెూర్ ఫైనల్ మ్యాచ్‌కు వేదికవుతుంది.

**హ్యాట్రిక్ విజయాలు**

భారత్ గ్రూప్-ఏలో హ్యాట్రిక్ విజయాలు సాధించి అజేయ జట్టుగా సెమీస్‌కు చేరింది. తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించిన టీమిండియా.. రెండో మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను మట్టికరిపించింది. చివరిగా ఇవాళ జరిగిన మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌పై ఘన విజయం? సాధించింది. మరోవైపు ఆస్ట్రేలియా ఈ టోర్నీలో ఒకే ఒక మ్యాచ్‌లో విజయం? సాధించినప్పటికీ సెమీస్‌కు అర్హత సాధించింది. గ్రూప్ దశలో ఆఫ్ఘనిస్తాన్, సౌతాఫ్రికా మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దు కాగా.. ఆసీస్ ఇంగ్లండ్‌పై మాత్రమే గెలుపొందింది.

**44 పరుగుల తేడాతో కివీస్‌ను చిత్తు చేసిన టీమిండియా**

గ్రూప్-ఏలో భాగంగా ఇవాళ జరిగిన చివరి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేయగా.. ఛేదనలో తడబడిన న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకు ఆలౌటైంది. వరుణ్ చక్రవర్తి ఐదు వికెట్లు తీసి న్యూజిలాండ్ పతనాన్ని శాశించాడు. కేన్ విలియమ్సన్ (81) న్యూజిలాండ్‌ను గెలిపించేందుకు విఫలయత్నం చేశాడు.

# సినీ ప్రియులకు కిరణ్ అబ్బవరం గిఫ్ట్

సినీ ప్రియులకు బంపర్ ఆఫర్ ఇచ్చారు నటుడు కిరణ్ అబ్బవరం  ఆయన నటించిన కొత్త చిత్రం 'దిల్‌రూబా' కథేంటో చెబితే సినిమాలో తాను వాడిన బైక్‌ను బహుమతిగా ఇస్తానని ప్రకటించారు. అది అంటే తనకెంతో ఇష్టమని చెప్పారు. ఈ మేరకు ఆ బైక్‌ను చూపిస్తూ నేడు ప్రత్యేక వీడియో షేర్ చేశారు.  "కోపం, ప్రేమల సమ్మేళనంగా తెరకెక్కిన చిత్రమే 'దిల్ రూబా'. ఈ బైక్ అంటే నాకెంతో ఇష్టం. మా ఆర్ట్ డైరెక్టర్ ఎంతో శ్రమించి సినిమా కోసం దీనిని తయారు చేశారు. మార్కెట్‌లో ఇది మీకు ఎక్కడా దొరకదు. అందుకే దీనిని మీకు బహుమతిగా ఇచ్చేయాలనుకుంటున్నా. ఈ బైక్‌ను మీ సొంతం చేసుకోవడానికి మీరు చేయాల్సిందల్లా ఒక్కటే.. ఇప్పటివరకూ విడుదలైన మా సినిమా పాటలు, వీడియోలు, ప్రమోషన్స్‌లో మేము మాట్లాడిన విషయాలను ఆధారంగా చేసుకుని కథ ఏమిటనేది మీరు ఆలోచించి చెప్పాలి. క్రియేటివ్‌గా చెప్పిన వాళ్లకు ఈ బైక్ బహుమతిగా ఇస్తా. ఈ బైక్ గెలుచుకున్న వ్యక్తితో ఫస్ట్ డే ఫస్ట్‌షోకు వెళ్తా" అని కిరణ్ చెప్పారు.  విశ్వకరుణ్ దర్శకత్వం వహించిన చిత్రమిది. రుక్సర్ థిల్లాన్ కథానాయిక. మార్చి 14న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# అట్లీతో సినిమా.. అదే సమస్య

అల్లు అర్జున్ తమిళ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది.  త్వరలో అఫీషియల్‌గా ఈ విషయం బయటకు రానుందని కూడా టక్ నడుస్తోంది. వీరిద్దరి కలయిక అంచనాలు భారీగా ఉంటాయి. ప్రస్తుతం అట్లీ వరుస హిట్‌లతో మంచి ఫామ్‌లో ఉన్నాడు. అయితే.. అట్లీతో ఓ సమస్య వుంది. ఈ మధ్యన ఆయన రెమ్యునరేషన్ రూ.100 కోట్లకు పెంచేశారు. ఇది చూసి బడా నిర్మాతలే వెనక్కు తగ్గుతున్నారు. 'జవాన్'  సినిమా తరవాత అట్లీ రేంజ్ మారింది. పుష్ప సినిమాతో అల్లు అర్జున్ రేంజ్ కూడా జాతీయ స్థాయిని దాటుకుపోయింది. ఆయన కూడా రూ. 150 కోట్లు రెమ్యునరేషన్‌లో ఉన్నాడని టాక్ నడుస్తోంది. ఈ సినిమా గీతా ఆర్ట్స్‌లో చేసినా పారితోషికం అయితే ఇవ్వాల్సిందే.  అంటే దర్శకుడుకీ, హీరోకీ రూ.250 కోట్లు అయిపోతుంది. బన్నీ మార్కెట్ ఉంద కాబట్టి, ఆమాత్రం ఇవ్వడానికి నిర్మాతలు కూడా సిద్దంగానే ఉంటారు. అయితే అట్లీ రూ.100 కోట్లు ఇచ్చే స్థాయి ఉందా? అన్నది ప్రశ్న.  అట్లీకి అంత ఇవ్వలేకే.. తమిళ నిర్మాతలు సైడ్ అయిపోతున్నారు. ఇప్పుడు బన్నీ అట్లీ ప్రాజెక్ట్ ఎవరు తీసుకున్నా.. పారితోషికం దగ్గరే ఇష్యూ వస్తుంది. బన్నీకి ఇవ్వడానికి ఏ నిర్మాత వెనకడుగు వేయడు. అట్లీకి రూ.100 కోట్లు ఇవ్వడమే సమస్య. తమిళ నిర్మాతలే అట్లీని నమ్మకపోతే తెలుగులో ఎవరు నమ్ముతారు? అట్లీకి ఉన్న క్రేజ్‌ను బట్టి డిమాండ్ ఉండటం సహజం. కానీ మరీ రూ.100 కోట్లు అనే సరికి నిర్మాతలు వెనకడుగు వేస్తున్నారు. మరి ఈ సమస్యకు పరిష్కారం ఎలా ఉంటుందో చూడాలి.






# నితిన్ 'రాబిన్‌హుడ్'కి పోటీగా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్'

టాలీవుడ్ హీరో నితిన్ వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్  భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఈ సినిమా విషయానికి వస్తే.. నితిన్ ఇందులో రాబిన్ హుడ్ అనే దొంగ పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఇదే రోజు మరో క్రేజీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌజ్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి వస్తున్న తాజా ఎంటర్‌టైనర్ మ్యాడ్ స్క్వేర్ "మ్యాడ్" చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాబోతుంది. ఈ చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, విష్ణు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తుండగా.. మార్చి 28, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు చిత్రాలు ఒకే సమయంలో రావడంతో బాక్సాఫీస్ వద్ద పోటీ ఉండే అవకాశం కనిపిస్తోంది. అయితే "రాబిన్‌హుడ్" ఒక యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతుండగా.. "మ్యాడ్ స్క్వేర్" యూత్‌ని ఆకట్టుకునే కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతుండడంతో ప్రేక్షకుల ఏ జానర్ నచ్చితే ఆ జానర్‌లో సినిమాకి వెళ్లే అవకాశం కనిపిస్తుంది.

# ఓటీటీలోకి వచ్చేసిన సంక్రాంతికి వస్తున్నాం

విక్టరీ వెంకటేష్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం  ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. మీనాక్షి చౌదరి  ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రేక్షకుల ముందుకు వచ్చిన బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఒకేసారి అటు టీవీతో పాటు ఓటీటీలో విడుదల చేసింది. జీటీవీలో నిన్న ప్రీమియర్ అయిన ఈ చిత్రం.. ప్రస్తుతం ఓటీటీ వేదిక జీ5లో తెలుగుతో పాటు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది.

